PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com

epaper.vaarthasadhya.com

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్ & అమరావతి
మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 vaarthasadhya@gmail.com

9951751662 epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 256 Sunday, 6-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet



## పాక్ చిత్తు చిత్తు!

7 వికెట్ల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ

- 55 పరుగులకే చాపచుట్టేసిన దాయాది
- 8.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్
- ఓటమితో మూసుకుపోయిన పాక్ సెమీస్ దారులు
- అత్యధిక మ్యాచ్‌లాడిన కెప్టెన్‌గా కౌర్ రికార్డు
- మహిళల టీ20 ఆసియా కప్ టోర్నీ

02

దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌పై టీమిండియా దుమ్మురేపింది. మహిళల టీ20 ఆసియా కప్‌లో చిరకాల ప్రత్యర్థిని కేవలం 55 పరుగులకే కుప్పకూల్చిన భారత్.. 8.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 7 వికెట్ల ఘన విజయం సాధించింది. దీంతో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసి హ్యాట్రిక్ కొట్టింది. భారత బౌలర్ల ధాటికి పాక్ బ్యాటర్లు నిలవలేకపోగా.. హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ రాణించడంతో టీమిండియా అలవోకగా గెలుపొందింది. మరోవైపు కెప్టెన్‌గా 150వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడిన హర్మన్‌ప్రీత్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది.



02

## పిల్లల కన్నా వృద్ధుల జనాభా ఎక్కువ!

- మానవ చరిత్రలో ఇదే తొలిసారి
- 2025లో తొలిసారి వృద్ధుల జనాభా అధికం
- ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యను దాటిన వృద్ధులు
- తగ్గుతున్న జననాల రేటుతో మారుతున్న జనాభా
- పెరుగుతున్న ఆయుర్దాయంతో వృద్ధుల సంఖ్య పెరుగుదల
- 2025లో 65 ఏళ్లు పైబడిన వారు 85.20 కోట్లు
- 2060 నాటికి 200 కోట్లకు చేరనున్న వృద్ధులు
- ప్రపంచ జనాభాలో 55 శాతం పెరుగుదల వృద్ధుల్లోనే
- 2060 నాటికి ప్రతి ఐదుగురిలో ఒకరు వృద్ధులే

# ఢీ అంటే ఢీ

వ్యూహ, ప్రతి వ్యూహాల్లో అధికార, విపక్షాలు

- సర్కారుపై దాడికి ప్రతిపక్షాలు సమాయత్తం
- హామీల అమలుపై ప్రశ్నించేలా కార్యాచరణ
- సమర్థంగా తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ సిద్ధం
- వెయ్యి రోజుల ప్రగతిని వివరించేందుకు ప్లాన్
- 22ఏ భూముల నిషేధంతో ప్రజల్లో గందరగోళం

రేపటినుంచి అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్

అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై అధికార, విపక్ష పార్టీలు దృష్టిసారించాయి. ఆరు గ్యారంటీలు, ఇచ్చిన హామీలుపై నిలదీసేందుకు ప్రతిపక్షాలు సమాయత్తం అవుతున్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ప్రతిపక్షాల ప్రశ్నలను, దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ రెడీ అవుతున్నది. వెయ్యి రోజుల ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు విపక్షాలు, ప్రజలకు అందిస్తున్న ప్రగతి ఫలాల గురించి చెప్పేందుకు కాంగ్రెస్ వ్యూహ, ప్రతివ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐలు అసెంబ్లీలో -మిగతా 2లో






## మూడు తరాల్ని ముంచేశారు

- దగ్గర్లోనే కాంగ్రెస్‌ను నిషేధిత జాబితాలో పెట్టే రోజులు
- పాలిటెక్నిక్ భూములపై ప్రభుత్వం కన్ను..
- జీవో 97ను అసెంబ్లీలో ఎండగడతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / రాజన్నసిరిసిల్ల / వేములవాడ

కాంగ్రెస్ పార్టీనే నిషేధిత జాబితాలో పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.. ఒక్క మంత్రినే బర్తరఫ్ చేయడం కాదు.. ఆ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులొచ్చాయి' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 2లో



02

## 4 రాష్ట్రాల్లో ముందుగానే జనగణన.

- గోవా, యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌కు వర్తింపు
- డిసెంబర్ 1 నుంచి జనవరి 4 వరకు గణన
- జనవరి 5 నుంచి 9 వరకు సమీక్ష దశ
- జనగణన చట్టం ప్రకారమే నిర్ణయం
- షెడ్యూల్‌ను ధ్రువీకరించిన రిజిస్ట్రార్ జనరల్
- కేంద్రం నిర్ణయంపై జైరామ్ రమేశ్ ప్రశ్నలు
- ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యపై కాంగ్రెస్ విమర్శ

## తరగతి గదికి పరిమితం కావద్దు



02

- డ్రగ్స్, స్క్రీన్ టైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి
- విద్యార్థుల జీవితాల్లో టీచర్లు భాగమవ్వాలి
- చదువుతోపాటు పిల్లల ఆసక్తులు, అలవాట్లు గుర్తించాలి
- మాదకద్రవ్యాల ముప్పుపై అవగాహన కల్పించాలి
- క్రీడలతో మొబైల్ స్క్రీనింగ్‌కు చెక్ పెట్టవచ్చు
- బోధనలో సృజనాత్మక పద్ధతులను ప్రవేశపెట్టాలి
- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రధాని మోడీ ఉద్బోధ




## 22ఏతో ప్రజల ఆస్తుల దోపిడీ..

- కాంగ్రెస్ సర్కార్‌పై కిషన్‌రెడ్డి ఫైర్
- 22ఏతో ప్రజల ఆస్తులను దోపిడీ చేస్తున్నారని ఆరోపణ
- భూములు అమ్మితేనే ప్రభుత్వం నడిచే పరిస్థితి
- ప్రజాపాలన కాదు.. ప్రజా పీడన అంటూ విమర్శ
- కాంగ్రెస్ అధిష్ఠానానికి రాష్ట్రం నుంచి డబ్బులు
- తెలంగాణను రియల్ ఎస్టేట్ కంపెనీగా మార్చారన్న కిషన్‌రెడ్డి
- 22ఏ జాబితా నుంచి భూముల తొలగింపునకు 30 శాతం కమీషన్
- నిషేధిత జాబితా దందాపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్
- మానవ హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందన్న బీజేపీ నేతలు

హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏతో ప్రజల ఆస్తులను నిలువునా దోపిడీ చేస్తున్నదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదని, ప్రజాపాలన అని చెప్పి, కాంగ్రెస్ సర్కార్ ప్రజా పీడన చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి కోట్ల రూపాయలు కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపుతున్నారని ఆరోపించారు.

-మిగతా 2లో



02

## బీఎల్ఏ దాడిలో 25 మంది పాక్ సైనికులు మృతి

- పాక్ సైన్యంపై బీఎల్ఏ వరుస దాడులు
- వేర్వేరు ఘటనల్లో 25 మంది సైనికులు మృతి
- జియారత్ క్రాస్ వద్ద కాన్వాయ్‌పై దాడి
- ౦ండు వాహనాలపై దాడిలో 18 మంది మృతి
- సూరబ్‌లో మరో దాడిలో ఏడుగురు సైనికులు మృతి
- దాడులకు బాధ్యత వహించిన ఫతేహ్, ఎస్‌టీఓఎస్ గ్రూపులు
- ఘటనలపై పాక్ ప్రభుత్వం స్పందించలేదు
- బెలూచిస్తాన్‌లో మరోసారి ఉద్రిక్తత

# బీఆర్ఎస్ కోటలపై దండయాత్ర

సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం

- కేసీఆర్ సభకు రా..లేదా గౌరవంగా రాజీనామా చేయి
- నేను ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ఎదగనివ్వను
- రైతులు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యం
- వెయ్యి రోజుల పాలనలో రూ.1.70 లక్షల కోట్ల రైతు ప్రయోజనాలు
- 2029లో కాంగ్రెస్‌కు 90 సీట్లు ఖాయమన్న సీఎం
- వెయ్యి రోజుల ప్రగతి పాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- నకిరేకల్ లో భారీ బహిరంగ సభ

నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

'ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావు (కేసీఆర్) శాసనసభకు రా... లేకుంటే గౌరవంగా పదవికి రాజీనామా చేయి...గజ్వేల్‌లో తేల్చుకుందాం' అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. "మీరు రాయి విసిరితే.. మేము ఆ రాయితోనే సమాధానం చెబుతాం... మీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కలిసి అసెంబ్లీకి రావాలి. అక్కడే చూసుకుందాం. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్య, సంక్షేమం సహా అన్ని అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధం"

-మిగతా 2లో



# తరగతి గదికి పరిమితం కావద్దు

-డ్రగ్స్, స్క్రీన్ టైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి
-విద్యార్థుల జీవితాల్లో టీచర్లు భాగమవ్వాలి
-చదువుతోపాటు పిల్లల ఆసక్తులు, అలవాట్లు గుర్తించాలి
-మాదకద్రవ్యాల ముప్పుపై అవగాహన కల్పించాలి
-క్రీడలతో మొబైల్ స్క్రీనింగ్‌కు చెక్ పెట్టవచ్చు
-బోధనలో సృజనాత్మక పద్ధతులను ప్రవేశపెట్టాలి
-జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రధాని మోడీ ఉద్బోధ



న్యూఢిల్లీ:
డ్రగ్స్ దుష్పరిణామాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించండి, స్క్రీన్ టైమ్ (మొబైల్ ఫోన్) తగ్గించడంలో వారికి సాయం చేయండి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం జాతీయ పురస్కారం పొందిన ఉపాధ్యాయులతో సంభాషిస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యార్థులను సృజనాత్మక కృషి వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రవర్తన, రోజువారీ జీవితంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు తగ్గుతున్న నేపథ్యంలో పిల్లల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర మరింత ముఖ్యమవుతోందని అన్నారు. డ్రగ్స్ విషయంలో కొన్ని పెద్ద నగరాలు, విశ్వవిద్యాలయాల్లో ఎవరు ఎవరికి ఏమిచ్చారో తెలియకపోవడం వల్ల సమస్య ఎవరిని ప్రభావితం చేస్తోందో గుర్తించడం కష్టమని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు అవగాహన కోసం చర్యలు తీసుకోవాలి, ఏ పిల్లవాడిలోనైనా ప్రవర్తనలో మార్పు కనిపిస్తే సూక్ష్మంగా గమనించాలి అని సూచించారు. విద్యార్థి బాల్యం చనిపోనివ్వకూడదు, విద్యార్థుల జీవితాల్లో బాల్యాన్ని సజీవంగా ఉంచడంలో ఉపాధ్యాయులే అతిపెద్ద కృషి చేయగలరని అన్నారు. స్క్రీన్ టైమ్ పెద్ద సమస్యగా మారిందని ప్రధానమంత్రి అన్నారు. పిల్లలు మొబైల్ ఫోన్లలో ఎంత సమయం గడుపుతున్నారు, రాత్రి పొద్దుపోయాక కూడా మొబైల్ ఫోన్లు వాడుతున్నారా అని తల్లిదండ్రులను వాకబు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచడం ద్వారా పిల్లలు క్రమంగా అధిక స్క్రీన్ టైమ్ వినియోగం నుంచి బయటపడవచ్చని సూచించారు.

# ఢీ అంటే ఢీ

మొదటి తరువాయి

ఢీ అంటే ఢీ అన్నట్టుగానే వ్యవహరించే అవకాశమున్నది.

**అభివృద్ధిపైనే కాంగ్రెస్ ఫోకస్**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయ్యాయి. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్, రైతుభరోసా కింద ఏటా రూ.12 వేలు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.పది లక్షలకు పెంచి అమలు చేస్తున్నది. ఆసరా పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు రూ.2,500, కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు, రైతు కూలీలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు, విద్యార్థులకు రూ.ఐదు లక్షల వరకు విద్యా భరోసా కార్డు, ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేలు వంటివి ఇంకా అమల్లోకి రాలేదు. నిధుల కొరత ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నది. అప్పులు, వడ్డీ చెల్లింపుల సమస్య కూడా తీవ్రంగా ఉన్నది. అయినా అభివృద్ధిపైనే దృష్టిసారించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్నారు. ఇటీవల ముసారాంబాగ్, చంచల్‌గూడ ఫ్లైఓవర్లను ప్రారంభించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభించారు. నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఏరియా ఆస్పత్రిని రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అదే నియోజకవర్గంలో రూ.9.85 కోట్ల వ్యయంతో నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించే “యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్”కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవంతోపాటు శంకుస్థాపనలు చేశారు. 32 నెలల్లో రూ.36 వేల కోట్ల రైతు భరోసా వేశామనీ, అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం ప్రకటించారు. రెండేండ్లలో 72 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.

**తెరపైకి కేసీఆర్ రాజీనామా**

గజ్వేల్ ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలనే అంశాన్ని రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనుంది. 365 రోజులు ఉద్యోగానికి రాకపోతే ఉద్యోగస్తులను బర్తరఫ్ చేస్తారనీ, రూ.22.24 కోట్లు ప్రభుత్వం నుంచి జీతం తీసుకున్న కేసీఆర్ ఒక్క రోజు కూడా బయటకు రాలేదనీ, డిస్మిస్ చేయాలా వద్దా?అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశం ఎథిక్స్ కమిటీ పరిశీలనలో ఉన్నది. ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా వేటు వేసే అవకాశమున్నట్టు తెలిసింది. ఒకవైపు కేసీఆర్ రాజీనామా, ఇంకోవైపు కౌశిక్‌రెడ్డిపై వేటు వేస్తే బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టొచ్చని అధికార పార్టీ భావిస్తున్నది.

# మూడు తరాల్ని ముంచేశారు

మొదటి తరువాయి

కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కపోవడాన్ని నిరసిస్తూ.. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన ‘యువ సమరభేరి’ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని డైలాగులు కొట్టి వెయ్యి రోజులు దాటినా ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. బకాసురుల్లా మేస్తూ, కుంభకర్ణుల్లా పడుకుంటూ, పందికొక్కుల్లా తింటూ పాలనను గాలికి వదిలేశారన్నా రు. ‘ఇన్ని రోజులుగా యువతను మోసం చేసిన ధోకేబాజ్ రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి. పేదల భూములను నిషేధిత జాబితాలో పెడుతున్న కాంగ్రెస్‌ను రాబోయే రోజుల్లో ప్రజలే నిషేధిత జాబితాలో పెట్టడం ఖాయం’ అని అన్నారు.

**పాలిటెక్నిక్ భూములపై కాంగ్రెస్ కన్ను..**

సిరిసిల్ల, వేములవాడ (అగ్రహారం) పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులను కలిసి కేటీఆర్ మాట్లాడారు. జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 97 వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్, సిరిసిల్ల, కరీంనగర్‌లోని విలువైన పాలిటెక్నిక్ భూములు, ఆస్తులను ఇతర అవసరాలకు మళ్లించేందుకే ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జీవో 97ను రద్దు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ పర్యటనలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాక్ చిత్తు చిత్తు!

-7 వికెట్ల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ
-55 పరుగులకే చాపచుట్టేసిన దాయాది
--8.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్
--ఓటమితో మూసుకుపోయిన పాక్ సెమీస్ దారులు
--అత్యధిక మ్యాచ్‌లాడిన కెప్టెన్‌గా కౌర్ రికార్డు
-మహిళల టీ20 ఆసియా కప్ టోర్నీ




దుబాయ్:
మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్-ఎ బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌లో భారత్ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నది. ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సెమీఫైనల్‌కు చేరిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. పాక్‌ను మట్టికరిపించి వరుసగా మూడో విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 55 పరుగులకే కుప్పకూలింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 8.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి సాధించింది. తొలుత పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనా రెండో ఓవర్లో షఫాలీ వర్మ (12) ను అవుట్ చేసింది. లెంగ్త్ బంతిని ఆన్-సైడ్ వైపు పంచ్ చేయడానికి షఫాలీ ప్రయత్నించగా, బంతి బ్యాట్ అంచుకు తగిలింది. ఆ బంతిని తన ఫాలో-త్రూలో రజికా పట్టుకుంది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ప్రతీకా రావుల్ రేజింగ్‌లో బౌండరీతో ఖాతాను తెరిచి.. ఓవర్ చివరి బంతికి ప్రతీకా రావుల్ (4) క్యాచ్-బిహైండ్ అయ్యింది. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన స్మృతి మంధాన.. క్రీజులో ముందుకు వచ్చి ఫాతిమా సనా విసిరిన బంతిని మిడ్-వికెట్ దిశగా బలంగా బాది అద్భుతమైన ఫోర్ సాధించింది. అయితే ఆ పేసర్ వెంటనే కోలుకుని బంతిని కొంచెం ఫుల్ లెంగ్త్‌లో విసరగా, అది మంధాన ప్యాడ్లకు తగలడంతో ఆమె ఎల్బీడబ్ల్యూగా (9) వెనుదిరిగింది. కాగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 18 పరుగులు, దీప్తి శర్మ 12 పరుగులు చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది. భారత జట్టు 8.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది.

**పాక్ అతి తక్కువ స్కోర్..**

టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. పాకిస్తాన్ ఓపెనర్లుగా మునీబా అలీ, షవాల్ జుల్ఫికర్ క్రీజులోకి రాగానే మనోళ్లు రెచ్చిపోవడంతో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్ 18.1 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు మునీబా అలీ (13), షవాల్ జుల్ఫికర్ (14) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగతా వారంతా సింగిల్ డిజిట్ స్కోర్‌కే వెనుదిరిగారు. గుల్ ఫిరోజా, ఫాతిమా సనా, నష్రా సుందు డకౌట్ అయ్యారు. భారత్ బౌలర్లలో నల్లపురెడ్డి చరణి, ప్రేమ్ రావత్ చెరో 3 వికెట్లు తీయగా.. దీప్తి శర్మ 2 వికెట్లు, షఫాలీ వర్మ 1 వికెట్ తీసి పాక్ నడ్డి విరిచారు. పాకిస్తాన్ జట్టుకు టీ20ల్లో ఇదే అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. అంతకుముందు పాక్ 2024లో న్యూజిలాండ్‌పై 56 పరుగులకు ఆలౌటైంది.

**మహిళల టీ20ల్లో కెప్టెన్‌గా అరుదైన రికార్డు**

మహిళల టీ20 ఆసియా కప్ టోర్నీ 2026లో భాగంగా శనివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఫీట్ సాధించింది. మహిళల అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో కెప్టెన్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన వారిలో హర్మన్ తొలి స్థానంలో నిలిచింది. హర్మన్‌కు కెప్టెన్‌గా ఇది 150వ మ్యాచ్. పురుషుల, మహిళల క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించిన రికార్డు కూడా హర్మన్ పేరిటనే ఉండటం విశేషం. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అతపట్టు (121) రెండో స్థానంలో, ఆస్ట్రేలియాకు చెందిన మెగ్ లానింగ్ (100), ఇంగ్లాండ్ హెదర్ నైట్ (96) మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. కాగా, హాంగ్‌కాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన 124 పరుగులతో రికార్డు శతకం నమోదు చేసి, మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచారు.

# బీఆర్ఎస్ కోటలపై దండయాత్ర

మొదటి తరువాయి

అని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ?వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో నిర్మించిన వంద పడకల ఏరియా ఆస్పత్రిని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలపై ఘాటైన విమర్శలతో రాజకీయాలను వేడి పుట్టించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని తొమ్మిదిన్నరేండ్లు పాలించిన బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దెదిగిపోయిందని విమర్శించారు. ‘బీఆర్ఎస్ కోటలపై కాంగ్రెస్ దండయాత్ర చేస్తుంది. ?సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం’ అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు వెళ్లి మూడు రంగుల జెండా ఎగురవేస్తానని, ఆ తర్వాత సిద్దిపేటపై దండయాత్ర చేస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి వచ్చే విమర్శలకు ఇకపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని బందిపోట్లులా దోచుకున్నారని అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు మోసపోయారని గుర్తుచేశారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని చెప్పారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ‘నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు, నాకు చదువు లేకపోయినా సంస్కారం ఉంది, అందుకే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నాను’ అని తెలిపారు. ఎక్కడ ఆస్తి రాసి ఇవ్వాల్సి వస్తుందోనని చెల్లెని బయటకు గెంటేశారని వ్యాఖ్యానించారు. నాలుగు ఇంగ్లీషు ముక్కలు వస్తే సరిపోదని, ఆడబిడ్డను చూసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని, ఆ పార్టీది అంతా చీకటిమయం అని అన్నారు. రేవంత్ ఉన్నంతకాలం బీఆర్ఎస్ అనే మొక్కనే ఎదగనివ్వనని అన్నారు. తెలంగాణ తులసివనంలో గంజాయి మొక్కను పీకుతామన్నారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ 90 స్థానాలు గెలిచి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే 117 స్థానాల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**రైతు.. మహిళ.. యువతపై ఫోకస్**

రైతు రుణమాఫీ, రైతుభరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్ల బోనస్, ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు రూ.1.70 లక్షల కోట్ల మేర ప్రయోజనం కల్పించామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలో 25.35 లక్షల మంది రైతులకు రూ.18,617 కోట్ల రుణమాఫీ చేశామని, రైతుభరోసా కింద రూ.36 వేల కోట్లు, ధాన్యం కొనుగోళ్లకు రూ.90 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రస్తావించిన సీఎం.. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని తెలిపారు. ?కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాల జాప్యంతో నిరుద్యోగ యువత నష్టపోయిందని విమర్శించారు.

# 22ఏతో ప్రజల ఆస్తుల దోపిడీ..

మొదటి తరువాయి

తెలంగాణను ప్రైవేట్ రియల్ ఎస్టేట్ కంపెనీలా మార్చేశారని, ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో భూములు అమ్మి డబ్బులు పంపుతున్నారని పేర్కొన్నారు. ప్రజాపాలనలో ధర్నా చేసేందుకు సిద్ధపడితే హౌస్ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేట్ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు కాంగ్రెస్ నాయకులు 30 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. +వశీస్త్రతీఖజూష్త్రఅఎ నిషేధిత జాబితా పేరిట జరుగుతున్న దందాపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మానవ హక్కులను సర్కార్ కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బీఎల్‌ఏ దాడిలో 25 మంది పాక్ సైనికులు మృతి

న్యూఢిల్లీ,
పాకిస్తాన్‌లో కొంతకాలంగా పాక్ సైన్యానికి, బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కు మధ్య భీకర పోరు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇరుపక్షాలు పరస్పరం దాడి చేసుకుంటున్నాయి. తాజాగా బీఎల్ఏ జరిపిన దాడిలో 25 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. ఈ విషయాన్ని బీఎల్ఏ తాజాగా వెల్లడించింది. పాక్ దాడులకు బదులుగా, బీఎల్ఏ జరిపిన వేర్వేరు దాడుల్లో పాక్ సైనికులు మరణించినట్లు తెలిపింది.దీంతో బెలూచిస్తాన్ ప్రాంతంలో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను కూడా బీఎల్ఏ రిలీజ్ చేసింది. బీఎల్ఏకు చెందిన ఫతేహ్ స్క్వాడ్ ఈ దాడి చేసినట్లు ప్రకటించింది. శుక్రవారం జియారత్ క్రాస్ వద్ద పాక్ మిలిటరీ కాన్వాయ్‌కు చెందిన రెండు వాహనాలు వెళ్తుండగా బీఎల్ఏ దాడి చేసింది. ఈ ఘటనలో 18 మంది పాక్ సైనికులు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. ఫతేహ్ స్క్వాడ్.. బీఎల్ఏలో చాలా బలమైన సాయుధ రెబల్ గ్రూప్. బెలూచిస్తాన్ పర్వత ప్రాంతాల్లో, గ్వెరిల్లా తరహా మెరుపు దాడులు చేయగల సామర్థ్యం ఈ గ్రూప్ సొంతం. ప్రమాదకరమైన దాడుల్ని ఈ గ్రూప్ చేపడుతుంది. గత ఏడాది మార్చిలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసింది కూడా ఈ గ్రూపే. మరో ఘటన సూరబ్ పరిధిలోని హజికా ప్రాంతంలో జరిగింది. బీఎల్ఏకు చెందిన ఎస్‌టీఓఎస్ గ్రూపు పాక్ సైన్యంపై దాడి చేసింది. రిమోట్ కంట్రోల్ వాహనంతో దాడి చేయగా, ఏడుగురు సైనికులు మరణించారు. ఈ రెండు దాడులపై పాక్ నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదు. ఈ ఘటనలు పాక్ సైన్యం వైఫల్యంగా అక్కడి విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వైఫల్యంగా స్థానికులు ఆరోపిస్తున్నారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెలూచిస్తాన్‌లో కొంతకాలంగా ఆందోళనలు జరుగుతున్నాయి.

# పిల్లల కన్నా వృద్ధుల జనాభా ఎక్కువ!

-మానవ చరిత్రలో ఇదే తొలిసారి
-2025లో తొలిసారి వృద్ధుల జనాభా అధికం
-ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యను దాటిన వృద్ధులు
-తగ్గుతున్న జననాల రేటుతో మారుతున్న జనాభా
-పెరుగుతున్న ఆయుర్దాయంతో వృద్ధుల సంఖ్య పెరుగుదల
-2025లో 65 ఏళ్లు పైబడిన వారు 85.20 కోట్లు
-2060 నాటికి 200 కోట్లకు చేరనున్న వృద్ధులు
-ప్రపంచ జనాభాలో 55 శాతం పెరుగుదల వృద్ధుల్లోనే
-2060 నాటికి ప్రతి ఐదుగురిలో ఒకరు వృద్ధులే



న్యూఢిల్లీ,
మానవ చరిత్రలో మొదటిసారి ప్రపంచవ్యాప్తంగా ఐదేండ్లు లేదా అంతకంటే తక్కువ వయసు ఉన్న పిల్లల సంఖ్య కంటే వృద్ధుల సంఖ్య ఇప్పుడు ఎక్కువగా ఉంది. అమెరికా సెన్సస్ బ్యూరో నివేదిక ప్రకారం 2025లో ఈ జనాభా సంబంధిత మార్పు సంభవించింది. తగ్గుతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయం కారణంగా గత ఐదేండ్లలో ప్రపంచవ్యాప్తంగా 65 ఏండ్లు పైబడిన వారి జనాభా శిశువులు, పసిపిల్లలు, ప్రీస్కూల్ పిల్లల జనాభాను అధిగమించింది.

ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక వృద్ధ జనాభా కలిగిన దేశాల జాబితాలో అమెరికా 48వ స్థానంలో ఉంది. అక్కడ 65 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారి జనాభా 18.9 శాతంగా ఉంది. 2056 నాటికి ఈ సంఖ్య 23.4 శాతానికి పెరుగుతుందని అంచనా. అయితే ఇతర దేశాలలో వృద్ధాప్య జనాభా సంఖ్య వేగంగా పెరుగుతుండడంతో అమెరికా ర్యాంకింగ్ 110వ స్థానానికి పడిపోయే అవకాశం ఉంది.

**2060 నాటికి...**

65 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారి సంఖ్య 2025 నాటికి 85.20 కోట్లు ఉండగా 2060 నాటికి అది 200 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ కాలంలో ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే మొత్తం నికర జనాభా పెరుగుదలలో ఇది ఏకంగా 55 శాతానికి సమానంగా ఉంటుందని ఆక్సియోస్ పేర్కొంది. 2025 నాటికి ప్రపంచ జనాభా 813 కోట్లు ఉండగా 2060 నాటికి అది 1,023 కోట్లకు చేరుకుంటుందని అంచనా. అంటే భూమిపై ఉన్న ప్రతి ఐదుగురిలో ఒకరు 65 ఏండ్లు పైబడినవారు ఉంటారు.

# 4 రాష్ట్రాల్లో ముందుగానే జనగణన.

-గోవా, యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌కు వర్తింపు
-డిసెంబర్ 1 నుంచి జనవరి 4 వరకు గణన
-జనవరి 5 నుంచి 9 వరకు సమీక్ష దశ
-జనగణన చట్టం ప్రకారమే నిర్ణయం
-షెడ్యూల్‌ను ధ్రువీకరించిన రిజిస్ట్రార్ జనరల్
-కేంద్రం నిర్ణయంపై జైరామ్ రమేశ్ ప్రశ్నలు
-ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యపై కాంగ్రెస్ విమర్శ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:**
జనగణన 2027 ప్రక్రియలో భాగంగా గోవా, ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, మంచు ఉండని ఉత్తరాఖండ్ ప్రాంతాలలో జనాభా లెక్కింపు షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం ముందుగానే చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం శనివారం జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ రాష్ట్రాలు, ప్రాంతాల్లో జన గణన డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు జరుగుతుంది. అనంతరం జనవరి 5 నుంచి 9 వరకు సమీక్ష దశ నిర్వహిస్తారు. జన గణన చట్టం, 1948, జన గణన నియమావళి, 1990లో నిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు నోటిఫికేషన్ పేర్కొన్నది.భారత రిజిస్ట్రార్ జనరల్(ఆర్‌జీఐ) కూడా ఈ షెడ్యూల్‌ను ధృవీకరించారు. కాగా ఈ ఆకస్మిక చర్యను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పేలవమైన ప్రణాళికను ప్రతిబింబిస్తుందని ఆయన విమర్శించారు. 2027లో నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని ప్రభుత్వానికి తెలిసినప్పటికీ గణన ప్రక్రియను ఇప్పుడు ఎందుకు ముందుకు జరుపుతున్నారని ఆయన ప్రశ్నించారు.

వార్త సంధ్య

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం



**సింగరేణి ప్రతినిధి, సెప్టెంబర్ 05 (వార్త సంధ్య )**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా MPUPS పోలంపల్లి గేట్ తండా ప్రధానోపాధ్యాయులు దారావత్ రాములు, వీరా పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు అజ్మీరా దస్రు, MPPS మోకాళ్ల గుంపు ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్‌లను మూడు పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుంటూ వారిని సత్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్, బానోత్ తులసీరామ్, బానోత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి.కోదండరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) సెప్టెంబర్ 5. :**
ఎమ్మెల్సీ ,తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు కోదండరాం యొక్క జన్మదిన వేడుకలు తార్నాక లోని తన స్వగృహం లో. ఘనంగా జరిగాయి. తెలంగాణ జన సమితి కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ మరియు తెలంగాణ బస్తీ దవాఖాన కాంట్రాక్టడ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు మంగళి పాటి సుమన్ , ప్రధాన కార్యదర్శి అంజద్ అలీ ఖాన్ మరియు కన్వీనర్ తెలంగాణ ఉద్యమకారుడు మెతుకు ఉప్పలయ్య , సంయుక్త కార్యదర్శి రౌతు నరసింహ, సభ్యులు గౌలి కార్ మహేష్ కుమార్, వేముల అఖిల్ లు తదితరులు కోదండరాం ను కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువా తో సత్కరించి ఎం.ఎల్. సి. కోదండరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పేరుపల్లి గ్రామపంచాయతీలో SIR నోటీసు ఎంక్వైరీ



**సింగరేణి ప్రతినిధి, సెప్టెంబర్ 05 (వార్త సంధ్య**
పేరుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం SIR నోటీసుకు సంబంధించి ఎంక్వైరీ కార్యక్రమం నిర్వహించారు. పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మావతి విరభద్రు ఆధ్వర్యంలో, డిప్యూటీ తహసీల్దార్ పర్యవేక్షణలో ఈ ఎంక్వైరీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీఎల్‌ఓల సమక్షంలో, సంబంధిత ఓటర్ల హాజరుతో నోటీసుకు సంబంధించిన అంశాలపై విచారణ చేపట్టారు. ఓటర్ల నుంచి వివరాలు సేకరించి, వారి అభిప్రాయాలను నమోదు చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రతినిధులు, బీఎల్‌ఓలు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బరిలో జై స్వరాజ్.

**-విద్యావంతుల ఓటుతో సంచలనానికి సిద్ధం**

**-అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధినాయకత్వం కసరత్తు**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 5.**
రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జై స్వరాజ్ పార్టీ సంచలనానికి సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ తరఫున అభ్యర్థులను పోటీకి దింపేందుకు అధినాయకత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రజా సమస్యలపై అవగాహన, విద్యావంతుల ఆకాంక్షలపై స్పష్టమైన దృక్పథం, యువతతో అనుసంధానం, ప్రజాసేవా నిబద్ధత ఉన్న నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేసేందుకు పరిశీలన జరుగుతోందని పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**"ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తాం"**
"పల్లె నుంచి పట్టణం వరకు జై స్వరాజ్ నినాదం ప్రజల్లోకి వెళ్తోంది. గ్రామ స్వరాజ్ ఉద్యమంతో ప్రజల్లో కొత్త రాజకీయాలపై చర్చ ప్రారంభమైంది. విద్యావంతులు కూడా ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయం కోరుతున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జై స్వరాజ్ పార్టీ బలమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. ఈసారి సంచలనం సృష్టిస్తాం" అని కాసాని శ్రీనివాసరావు గౌడ ధీమా వ్యక్తం చేశారు.

**పల్లె పల్లెకు చేరిన "జై స్వరాజ్"**
జై స్వరాజ్ పార్టీ చేపట్టిన గ్రామ స్వరాజ్ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చర్చకు కారణమవుతోందని ఆయన అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులతో పార్టీ నాయకత్వం నిర్వహిస్తున్న సమావేశాల్లో స్థానిక పాలన, ఉపాధి, విద్య, ఆరోగ్యం, రైతు సమస్యలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలపై ప్రజలు చర్చిస్తున్నారని తెలిపారు.
'మన రాజ్యం -- మనం ఏలుదాం" అనే భావనతో ప్రజలను పాలనలో భాగస్వాములను చేయడమే జై స్వరాజ్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

గ్రాడ్యుయేట్ ఓటర్లే మార్పుకు కేంద్రబిందువు
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కాదని, విద్యావంతుల ఆలోచనా విధానానికి, సమాజంలో మార్పు కోసం వారి ఆకాంక్షలకు ప్రతిబింబం అని కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు. నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీ, విద్యా రంగంలో సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగుల సమస్యలు వంటి అంశాలను జై స్వరాజ్ పార్టీ ప్రధానంగా ప్రజల ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు."ఎమ్మెల్సీ అంటే కేవలం శాసనమండలిలో ఒక సీటు కాదు. వేలాది మంది గ్రాడ్యుయేట్ల గొంతుక. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత. ఆ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించే అభ్యర్థులను మాత్రమే జై స్వరాజ్ పార్టీ ఎంపిక చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

**ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయమే లక్ష్యం**
రాజకీయాల్లో మార్పు రావాలంటే కేవలం నాయకులు మారడం సరిపోదని, రాజకీయ ఆలోచనా విధానం మారాలని కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు.
అధికార కేంద్రీకరణకు బదులుగా అధికార వికేంద్రీకరణ, గ్రామాల బలోపేతం, స్థానికంగా ఉపాధి కల్పన, ప్రజల భాగస్వామ్యంతో పాలన సాగించడమే జై స్వరాజ్ సిద్ధాంతమని తెలిపారు.

**"గ్రామ స్వరాజ్యం నుంచి శాసన మండలి వరకు ప్రజల గొంతుక"**
గ్రామ స్వరాజ్ ఉద్యమం ద్వారా ప్రజల్లో ఏర్పడుతున్న చైతన్యాన్ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించిందని ఆయన తెలిపారు.
"గ్రామ స్వరాజ్యం కేవలం ఒక నినాదం కాదు. ప్రజల చేతుల్లో పాలన ఉండాలనే ఒక ఆలోచనా ఉద్యమం. అదే ఆలోచనను విద్యావంతుల వేదిక అయిన శాసనమండలిలో బలంగా వినిపించేందుకు మేము సిద్ధమవుతున్నాం" అని కాసాని శ్రీనివాసరావు గౌడ అన్నారు.

**అభ్యర్థుల పేర్లపై తుది కసరత్తు**
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నామని, ప్రజల్లో పనిచేసిన వారు, విద్యావంతుల సమస్యలపై అవగాహన ఉన్నవారు, నిబద్ధతతో ప్రజాసేవ చేయగల వారికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయిన అనంతరం పార్టీ తరఫున అధికారికంగా పేర్లను ప్రకటిస్తామని వెల్లడించారు.

**"మార్పు కోరుకునే ప్రతి గ్రాడ్యుయేట్ మా వెంట రావాలి"**
రాజకీయాలను విమర్శించడంతో మార్పు రాదని, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే మార్పు సాధ్యమవుతుందని జై స్వరాజ్ పార్టీ పేర్కొంది.
గ్రాడ్యుయేట్ ఓటర్లు, యువత, మేధావులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు కొత్త రాజకీయ ఆలోచనలకు మద్దతుగా నిలవాలని కాసాని శ్రీనివాసరావు గౌడ పిలుపునిచ్చారు.
"ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. గ్రామ స్వరాజ్ ఉద్యమం ఆ మార్పుకు పునాది వేస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆ మార్పుకు మరో వేదిక. ఈసారి జై స్వరాజ్ పార్టీ పోటీ చేయడమే కాదు---ప్రజల ఆశయాలకు బలమైన గొంతుకగా నిలిచి సంచలనం సృష్టిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# కమల నగర్ హాస్టల్ జోరు అక్రమ నిర్మాణంతో స్థానికలు అసోసియేషన్ అవస్థలు





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
: సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమలా నగర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ రాము విలేకరులతో మాట్లాడుతూ కమలానగర్ హాస్టల్లో జోరు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన జిహెచ్ఎంసిల ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు దిల్ సుక్ నగర్ సమీపంలోని కమల నగర్ కోర్టు ఆదేశాలు ఉన్న స్థానికులు పట్టించుకోలేదని ప్రజల అవసరం దృష్టిలో పెట్టుకొని పోలీసులు కమల నగర్ అసోసియేషన్ కు సహకరించాలని ఆయన కోరారు సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ జిహెచ్ఎంసి హైడ్రా స్థానిక ప్రజా ప్రతినిధులను ఆశ్రయించిన ఫలితం శూన్యంగా ఉందని ఆయన ఆరోపించారు కేవలం 14శ చదరపు గజాల స్థలంలో ఆరు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవనాన్ని జిహెచ్ఎంసి గత రెండేళ్లలో నాలుగు సార్లు సీజ్ చేసిందని తెలిపారు అయితే సీల్ను తొలగించి నిర్మాణ పనులు కొనసాగించడంతో తాము హైకోర్టులో ఆశ్రయించామని ఆయన తెలిపారు కమల నగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తి నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశం జరిచేయడంతో పాటు జిహెచ్ఎంసి పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు అక్కడ హాస్టల్లో నిర్వహిస్తున్న అక్రమ నిర్మాణాలతో స్థానికులను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఈ విషయంలో ఐదు అంతస్తుల భవనంలో దాదాపు 150 నుంచి 200 వరకు మంది నివసిస్తున్నారని ఆయన తెలిపారు ఈ భవనానికి సరైన పార్కింగ్ సదుపాయం లేదని దీంతో రహదారుల పైన పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలు ఆటోలు క్యాబులు నిలిపివేస్తున్నారని ఆయన తెలిపారు కమలానగర్ లో ఇలాంటి పాత భవనాలు కూడా అనేకం ఉన్నాయని ఒక్కో భవనం 200 నుంచి 300 మందివరకు నివసిస్తున్నారని ఆయన తెలిపారు భారీగా జనం విరగడంతో డ్రైనేజ్ సమస్య కూడా తీవ్రంగా ఉందని కనీసం రెండుసార్లు డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు ఆ సంఘం సంయుక్త కార్యదర్శి విజయకాంత్ మాట్లాడుతూ రోడ్లపై వాహనాల రద్దీ కుటుంబాలకు ఇబ్బందులు పెడుతున్నారని ప్రతిరోజు కాలనీలో బైకులు ఆటో నిండిపోతున్నాయని స్థానికులు ఆవేదం చెందుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు సొంత వాహనాలను పార్కు చేసేందుకు కూడా స్థలం లేకపోవడంతో వీధుల్లో వాహనాలు రద్దీ కారణంగా అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు కష్టంగా మారుతున్నాయని తెలిపారు హాస్టల్లో పార్టీలతో ఇబ్బందులు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవడంలేదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యను పట్టించుకోవాలని మున్సిపల్ అధికారులకు పోలీసుల ఫిర్యాదు చేసిన రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు చర్యలు తీసుకోవడం వెనకాడుతున్నారని ఆయన తెలిపారు హాస్టల్ మాఫియాలకు అడ్డ కట్ట వేయాలని ఆయన కోరారు అక్రమ నిర్మాణాలు నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్ట వేసి మా కాలనీలో ప్రశాంత వాతావరణ కల్పించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో సభ్యులు పాల్గొని వారు తమ ఆవేదనను వెలిబుచ్చారు

# అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘ తెలంగాణ రాష్ట్ర పదవుల నియామకం

**-వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం**

**-రాష్ట్ర, గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పదవుల ప్రకటన**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్. 5.**
అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమైన కొన్ని పదవులు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి జాతీయ ఉపాధ్యక్షులు వేముల దర్శత్ జాతీయ జనరల్ సెక్రటరీ వరికుప్పల శ్రీనివాస్ జాతీయ ఆర్గనైజర్ సెక్రెటరీ మక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పదవులు ఇవ్వడం జరిగినది ఈ సమావేశానికి అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సభ్యులు గ్రేట్ హైదరాబాద్ సభ్యులు 150 మంది మగవారు మహిళా సభ్యులు హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేశారు ఈరోజు పదవులు తీసుకున్న వారి పేర్లు రాయల రమణయ్య తెలంగాణ స్టేట్ కన్వీనర్, గుర్రం కుమారస్వామి తెలంగాణ స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్, వేముల లక్ష్మి తెలంగాణ స్టేట్ మహిళ గౌరవ అధ్యక్షురాలు, పిట్ల వెంకట్ ఆంజనేయులు గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ దండుగుల అవినాష్ ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రెసిడెంట్ వేముల యమున ఫతేనగర్ మహిళా ఉపాధ్యక్షురాలు, ఉ పుతల శ్రీనివాస్ కూకట్పల్లి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్, కొత్త సభ్యులను నియమించడం జరిగింది. జాతి అధ్యక్షులు వేముల లక్ష్మణ్ నియమించారు

వార్త సంధ్య

## సంపాదకీయం

# బరితెగింపు!



నేను నేనే కొట్టాను, వాళ్లను చంపడమే నా పని. నా టార్గెట్ ఎవరో తెలుసా? ముస్లింలు, దళితవాదులు. వీళ్లను నిర్మూలించి, ముల్లా ముక్త్ భారత్‌ను సాధించడమే మా లక్ష్యం!" ఇదొక బహిరంగ ప్రకటన, బాజాప్తాగా, ఎంతో ధైర్యంతో, ముసిముసి నవ్వులు చిందిస్తూ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వతంత్ర భరద్వాజ్ చెప్పిన మాటలు. ఇవే కాదు, ఇంకా చాలానే చెప్పాడు. దేశమంతా ఈ వీడియో వైరల్ అవుతోంది. నన్ను ఎవరూ ఏమీ చేయరు, ఎందుకంటే, వాళ్లంతా నా సోదరులు. అని కూడా తన నమ్మకాన్ని వెల్లడించాడు. ఇదంతా ఢిల్లీ వేదికగా జరుగుతున్నది. ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ప్రసిద్ధి చెందిన భారత్‌లో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, ఏ దిశగా అధికారపు అడుగులు పడుతున్నాయో ఇట్టే చెప్పేయొచ్చు. ఈ దేశంలో మతాలను వినియోగించుకుని, కులాలనూ ఉపయోగించి తీవ్రవాదాన్ని, ఉగ్రవాద భావజాలాన్ని, ఆచరణను ఎలా వ్యాప్తిచేస్తున్నారో అర్థం చేసుకో వాలి. ఈ రకమైన బర్బరిక తీవ్రవాదంతో ఇక్కడి హిందూ మతావలం బకులకు, సామాన్య ప్రజానీకానికి ఏరకమైన సంబంధమూ లేదు. ఇది మతాన్ని తమ ప్రయోజనాలకు ఒక సాధనంగా ప్రయోగించే కుటిల రాజకీయ పన్నాగం మాత్రమే. ఇప్పుడిక భారత దేశం హిందూ పేర తాలిబన్ తీవ్రవాదానికి ఆశ్రమిస్తున్నట్లు కనిపిస్తోంది. ఢిల్లీ జంతర్ మంతర్‌లో కాక్రోచ్ జనతా పార్టీ చేసిన ధర్నా సందర్భంగా నిఘా అనే ఒక మైనర్ విద్యార్థిని కూడా పాల్గొన్నది. ఆ నిఘా తండ్రిని అడ్డుకుని దాడి చేసి తల పగుల గొట్టాడు, ఈ గుండా స్వతంత్ర భరద్వాజ్. అతని తలకు అరవై కుట్లు పడి, చనిపోయే స్థితి నుండి బయటపడ్డాడు. అప్పుడు ఆ అమ్మాయి న్యాయం చేయాలని ధర్నా కూడా చేసింది. కానీ పోలీసులు ఏమీ పట్టించుకోలేదు. అరెస్టు చేసినట్టు చేసి వదిలేసారు. అదే విషయాన్ని ఇప్పుడు భరద్వాజ్ ఇంటర్వ్యూలో సెలవిచ్చాడు. నేనే తల పగలగొట్టానని, అరవై కుట్లు పడి కొద్దిలో బతికిపోయాడని చాలా తేలికగా చెప్పేసాడు. హత్యాయత్నం 307 సెక్షన్ కింద కేసు పెట్టాల్సి ఉండగా, కనీసం తనను అరెస్టు కూడా చేయలేక పోయారని చెప్పాడు. బీజేపీ నేతలు కపిల్ మిశ్రా, చిరాగ్ పాశ్వాన్, ప్రధాని మోడీ నాకు సపోర్ట్‌గా ఉన్నారని కూడా స్పష్టపరిచాడు. ఈ భరద్వాజ్‌కు మద్దతుగా మాట్లాడుతున్న యువత కూడా ఉన్నారు. ఈ గుండా సమూహాలను తయారు చేస్తున్నవాళ్లెవరు? కొత్తగా వివరించాల్సిన అవసరం ఏమీ లేదు. అయితే అసలయిన వింత ఏమిటంటే, కొన్ని రోజుల క్రితం, ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ అమెరికా మాడిసన్‌లో సభ పెట్టి "ముస్లిములను దేశంలో ఉండవద్దు అనుకునే వారు అసలు హిందువే కాదని" సూక్తి ముక్తావళిని వినిపించాడు. అసలు హిందువు అయినవాడు ఏ మతాన్ని ద్వేషించడని ప్రవచించారు. ఇది జరిగిన మూడు రోజులకే భరద్వాజ్, ముల్లా ముక్త్ భారత్ మా లక్ష్యమని ప్రకటించాడు. కాషాయ కండువా ధరించి, నుదుట తిలకము దిద్దుకుని. వీటిని ఎట్లా అర్థం చేసుకోవాలో ఇంకా విశ్లేషించాల్సి ఉంది. ఒకవైపు నేతలు చెబుతూంటే గోతులు తవ్వేయడం ప్రత్యక్షంగా దర్శనమిస్తోంది. ఈ సంఘటన ఒకవైపు జరుగుతుండగానే, ఢిల్లీ వీధిలో మరో సంఘటన మతతత్వ విధానాన్ని బట్టబయలు చేసింది. గురువారం నాడు ఢిల్లీలో ఒక హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా హాజరయ్యారు. దాన్ని కవర్ చేస్తున్న ఇద్దరు మహిళా జర్నలిస్టులను, ఢిల్లీ పోలీసులు నిర్బంధించి తీవ్రంగా కొట్టారు. వాళ్లిద్దరూ షహీన్, నఫీసా ఖాన్. వాళ్ల పేర్లు తెలుసుకున్న పోలీసులు ఖాన్ శబ్దం వినగానే ముస్లింలని తెలుసుకోగానే విచక్ష?ణా రహితంగా మహిళా జర్నలిస్టులపై దాడి చేశారని తెలియవస్తున్నది. ఈ విషయంపై పోలీసులు జవాబు చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. జర్నలిస్టు సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలూ ధర్నాకు దిగాయి. ప్రభుత్వాలను ప్రశ్నించిన వారిని నిర్బంధించడం, వాళ్లు ముస్లింలయితే మరీ దాడులు చేసి గాయ పరచడం అత్యంత దారుణమైన విషయం. దేశ రాజధానిలోనే ఇలాంటిది జరిగితే, ఇక డబుల్ ఇంజన్ సర్కారులున్న రాష్ట్రాలలో మరింత దారుణంగా ఉంది. ఇటీవల బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన సువేందు అధికారి హిందూత్వ ఆచరణను బహిరంగంగానే మొదలు పెట్టాడు. ఈ దేశపు ప్రజాస్వామ్య లౌకిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నాడు. ఈ రెండు సంఘటనలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఆందోళనలు జరిగాయి. భరద్వాజ్ వల్ల తమకు నష్టం జరుగుతుందని భావిస్తే అతన్ని అరెస్టు చేసినట్టు ప్రవర్తించవచ్చు. కానీ అధినేతల అండదండలు, వారి బలం లేకుండా, వీళ్లు అలా ప్రవర్తించరు. ఇంత బహిరంగంగా, యథేచ్ఛగా చంపుతామని బెదిరించడం, మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ఎంతో ప్రమా దకరమైనది. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మౌనంగా ఉండరాదు. ప్రతి ఒక్కరూ ఈ దుశ్చర్యలను ఖండించాల్సిన అవసరం ఉంది.

## తెలంగాణ జారిపోకుండా

# కాంగ్రెస్ కఠిన నిర్ణయాలు!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పరిచయం లేనివారు, అతను ముఖ్యమంత్రి కావడం కేవలం అదృష్టం వల్లనో, కాకతాళీయంగా జరిగిందో, లేకపోతే 'స్టాప్ గ్యాప్ అరెంజ్‌మెంట్' అనో అనేక రకాలుగా ఊహించుకోవటం తప్పులేదు! ఆయనను తెలిసినవారు ఆవిధంగా ఊహించుకోలేరు. కారణం అతను ఎప్పుడూ ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దానిని సాధించటంలో ఏకాగ్రతను కోల్పోడన్న సంగతి వారికి తెలుసు కాబట్టి!

నిజంగా అదృష్టం అనే 'జస్ట్ లక్ దాటి' అతను సి.యం అయ్యారనే అని అనుకోని వారు కే.సి.ఆర్ బలాబలాలు, రాజకీయ చతురత, తెలంగాణను సాధించిన ఘనుడిగా, రేవంత్ రెడ్డి సి.యం కాకమునుపు ఉన్న పరిస్థితులను గురించి విశ్లేషించుకోలేరా?

ఒక్కసారి బి.ఆర్.యస్ అధికారం కోల్పోక ముందున్న పరిస్థితులూ పరిణామాలను గురించి ఆలోచించే వారికి స్పష్టంగా అర్థమయ్యే విషయం రేవంత్ కృతనిశ్చయంతో, అహర్నిశలు కష్టపడి, కాంగ్రెసు దిగ్గజాలలో విశ్వాసాన్ని నెలకొల్పగలిగారు అన్న సంగతి కాదనలేని సత్యం నెట్టున్నారు! అలాంటి విశ్వాసాన్ని అప్పుడు తెలంగాణలో కొందరు రాష్ట్ర కాంగ్రెసు నాయకులు, ఢిల్లీ హికామాండ్కు ముఖ్యంగా రాహుల్ గాంధీకి, ప్రియాంకా గాంధీకి కాంగ్రెసు వ్యవహారాలను నిశితంగా పరిశీలించే అధిష్టానానికి దగ్గరగా ఉన్న కే.సి.వేణుగోపాల్ కూ, రేవంత్ రెడ్డి చాలాసంవత్సరాల క్రింద చేరిపోయిన తెలంగాణను సాధించగలడని నమ్మకం కుదిరేడంతో విషయం బయటపడకుండా అన్ని వ్యవహారాలతో పాటు తెలంగాణ పీఠం మీద కాంగ్రెసును గద్దెనెక్కించే అనితర సాధ్యమైన బాధ్యతను రేవంత్ కు అప్పజెప్పారు!

విశ్వాసంతో పాటు, రేవంత్‌కు తెలంగాణ యువత మీద మంచి పట్టు వుందనే నమ్మకం కూడా క్రమేపీ బలపడింది! అయితే అతను కాంగ్రెసులో కొత్తగా చేరినవాడు కదా ఎలా ఒప్పుకోవాలి అన్న మీమాంసను తెలంగాణ కాంగ్రెసు నాయకులు లేవదీసినప్పుడు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని కాదని బి.ఆర్.యస్.ను (అప్పట్లో టి.ఆర్.యస్) కే.సి.ఆర్ రాజకీయ సెంటిమెంట్తో అధికారంలోకి తెచ్చారని, రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వ లోపమే దానికి కారణం అని హైకమాండ్ దృఢంగా నమ్మి సరియైన నాయకుడి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు రేవంత్ వారి కళ్ళలో పడ్డాడు. రాష్ట్ర కాంగ్రెసు కమిటీని రేవంత్ చేతిలో పెట్టి రిస్క్ తీసుకోవడానికి సిద్ధపడ్డారు.

అందుకు తగ్గట్టుగానే తెలుగుదేశం లోని కార్యకర్తలూ, చోటామోటా నాయకులే కాకుండా తెలుగు దేశం వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నప్పుడు తనకంటూ ఒక మంచి ఫాలోయింగ్‌ను రేవంత్ ఏర్పరుచు కోవటంతో వెంటనే టి.ఆర్.యస్ లో ఢీ అంటే ఢీ అన్నట్లు పోటీలోకి కాంగ్రెసును రేవంత్ తెగలిగాడు. జనార్షణ శక్తి ఉన్న కాంగ్రెసు నాయకుడిగా యువతను దగ్గరకు తీసుకోనే సమర్థత కలిగివుండగా, ఆర్థికపరంగా అటుపోట్లను తట్టుకొనే వ్యక్తిగా కాంగ్రెసు గుర్తించింది! నిజానికి కాంగ్రెసు హైకమాండ్‌కు యిది 'గాంబుల్' అని తెలంగాణ వృద్ధ కాంగ్రెసు నాయకులు నూరిపోసినా పెడచెవిన పెట్టడానికి కారణం, కొద్ది నెలలోనే రేవంత్ చూపిన పటిమ, చొరవ, దానికి తోడు సమర్థవంతంగా వ్యవహరించే ధోరణి, మాట సాధ్యమైనంత మేర జారకుండా వుండే మన స్థైర్యంతో మొత్తానికి తెలంగాణ కాంగ్రెసు సి.యం.గా 2023లో పగ్గాలు చెప్పట్టాడు!

జాతీయ కాంగ్రెసులో ఉన్న ప్రతి రాష్ట్ర నాయకుడూ ముఖ్యమంత్రిగా నేను కాకపోతే ఎవరు అవుతారు అన్న ధోరణిలో వ్యవహరిస్తారూ హైకమాండ్ ఎవరిని నిరుత్సాహపరచదుగూడా! అందుకే రేవంత్ సి.యం అయిన మరక్షణం నుంచీ ఆ కుర్చీ ఖాళీ వున్నట్లు అందరు నాయకులూ కళ్ళేసు వేయసాగారు! హైకమాండ్కు రాయబారాలు సరేసరి! ఇలాంటి పరిస్థితులలో రెండు సంవత్సరాలే కాలపరిమితి వుంది, తర్వాత అధికారం వస్తుందో రాదో అని ప్రతి నాయకుడూ మహిళా నాయకురాల్లూ విప్పు రాలుస్తున్నారు! కాస్త కూస్తో యింతరు మునుపు, అలాంటి వారికి చిన్నదో పెద్దదో విజయం దక్కింది, కానీ కాంగ్రెసుకు కేవలం నాలుగు రాష్ట్రాలూ (అవి దాదాపు చిన్నవి) తమ గుప్పిట్లో వున్నవి ప్రాణాలెకోమానికి సిద్ధంగా లేకపోవటంతో ఎన్నడూ లేని విధంగా కఠిన నిర్ణయాలు తీసుకొని తెలంగాణలో హైకమాండ్ ఒక రూల్ ఇచ్చింది! రేవంత్ 'నాకు ఎవరి భయం లేదు స్నేహంతోనే నన్ను సాధించగలిగారు' అన్న సందేశం కొన్నాళ్ళ మంచి దగ్గర వాళ్ళకూ దూరంగా వున్నవాళ్ళకూ యిస్తూనే వున్నాడు.

అభివృద్ధి సంక్షేమం పేరిట ఐదేళ్ళు లాంటివి యిప్పటి ప్రజాస్వామ్య పరిస్థితుల్లో మంత్రాలూ జపించటానికి అవి నమ్మే పరిస్థితి ఏర్పడింది! అప్పు చేసినా, మళ్ళీ అధికారం వస్తుందని ఏ పార్టీ నమ్మే స్థితిలో లేదు. రాజకీయ చదరంగంలో పాములూ నిచ్చెనల రూపంలో ఎక్కడ మొదలు పెట్టామో అక్కడికి చేరటం చాలా సహజం! అందుకే రేవంత్ సమయానుకూలంగా ద్విముఖ రీతిలో వ్యవహరించి యుద్ధంలో మొదటి విజయం సాధించారు! ఆ విజయం ఎన్నాళ్ళు అనేది కాంగ్రెసు అగ్ర నాయకుడికే తెలియదు! అప్పటి దాకా హైకమాండ్ 'మిద్వే' రూపంలోనే వుంటుంది! కొన్నాళ్ళయినా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసులో కలకలం సర్దుమణుగుతుంది. పిల్లల వున్నచోటే మళ్ళీ రేవతులు దండుకట్టక తప్పదు!

# ప్రజాస్వామ్యంతో మోడీ ఘర్షణ

ప్రధాన మంత్రి మోడీ తన అధికారం కోసం కేవలం ప్రతిపక్షాలతో కాక ప్రజాస్వామ్యంతోనే ఘర్షిస్తున్నారు. బిజెపి ఆ పార్టీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్, దాని నాయకత్వాన గల సంఘ్ పరివార్‌లు కూడా భారతదేశ ప్రజాస్వామ్యంతో ఘర్షణ పడుతున్నాయి. దానిని అంతం చేసి తమ సైద్ధాంతికతలకు అనుగుణంగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాయి. అది సాధ్యమయే దేనా? విషయాలను సాకల్యంగా, సావధానంగా పరిశీలించినపుడు అట్లాతోచదు. ఈ మాట అనటం ఎందుకో చెప్పాలంటే కొన్ని విషయాలు మాట్లాడుకోవాలి. అవి ఈ దేశ సమాజ నిర్మాణం తీరుతెన్నులు, వైవిధ్యతలు, చరిత్ర నుంచి మొదలుకొని, వర్తమానంలో బిజెపి కి ఎదురవుతున్న సవాళ్ల వరకు అనేకం ఉన్నాయి. ఆ సవాళ్లలో కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఆకస్మికంగా ఒక తోక చుక్కవలే ఈ సమాజం నుంచి ఆవిర్భవించటమన్నది సంకేతప్రాయం మాత్రమే. ముందుగా ఒక మాట అనుకోవాలంటే, భారతదేశ సమాజ నిర్మాణం, వైవిధ్యతలు, చరిత్రతో సంఘ్ పరివార్‌కు, బిజెపి మౌలికంగానే తీవ్రమైన వైరుధ్యాలున్నాయి. అవేమిటో ఒక్కటొక్కటిగా చూద్దాము. భారతదేశమన్నది సాధారణ అర్థంలో ఒక ఏకీకృత దేశం కావటం గాని, స్థిరరూపంలో నిలవటంగాని 1947 వరకు జరగలేదని తెలిసిందే. చారిత్రక కాలంలో కొని మహా సామ్రాజ్యాలు ఏర్పడి సువిశాలమైన భూభాగాలను తమ ఏలుబడిలోకి తెచ్చినా, ఆ ఐక్యతలు యుద్ధాలు, వాటిలో జయాపజయాలుపై ఆధారపడి మాత్రమే నిలిచాయని కూడా తెలిసిందే. ప్రపంచం ఆధునిక దశలలోకి ప్రవేశించి వలస పాలనల కాలంలో నిర్దిష్టమైన సరిహద్దులు, వేర్వేరు భూభాగాల ఐక్యతలు ఆధునిక రాజ్యాంగాలు అమలుకు వచ్చిన మీదట గాని మనం ఇపుడు చూసే భారతదేశమన్నది రూపు తీసుకోదన్నది సైతం తెలిసిందే.

అట్లాగని హిమాలయాలు నుంచి హిందూ మహాసముద్రం వరకు భారత జాతి అనదగ్గది లేదా? ఎంతమాత్రం కాదు. యూరప్‌లో రూపుదిద్దుకున్న తరహాలో ఈ మొత్తం భూఖండానికి వర్తించే విధంగా ఆధునికి మైన అర్థంలో చారిత్రక కాలం నుంచి లేని మాట నిజమే. కాని, ప్రాంతాలూ భాషలవారీగా వేర్వేరు జాతులు, స్థానిక సంస్కృతులు ఉండినా, అత్యధిక భూఖండానికి సంబంధించి స్థూలంగా ఒక సంస్కృతి కూడా అందుకు సమాంతరంగా ఉండేది. ఒక పరిభాషలో ఆ స్థితిని జాతి, ఉపజాతులు అన్నారు. కొందరు అసలు భారత జాతి అన్నది లేదని, అటువంటి నిర్మాణం జరగలేదని, లేదా ఇంకా జరిగే క్రమంలో ఉన్నదని, ప్రస్తుతం ఉన్నవన్నీ వేర్వేరు జాతులు మాత్రమేనని అన్నారు. ఈ చర్చోపచర్చలు ఎట్లున్నా ఒక తిరుగులేని వాస్తవాన్ని మాత్రం గుర్తించాలి. అదేమంటే, ఈ సువిశాల దేశంలో అనేకానేక వైవిధ్యతలు చరిత్ర పూర్వయుగంలో ఉన్నాయి, చారిత్రక కాలంలో ఉన్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ ఉన్నాయి. వేల ఏళ్లుగా స్థిరపడి కొనసాగుతున్న ఈ



వైవిధ్యతలు ఎవరుగాని, ఎంత ప్రయత్నించినా గాని, చెరపజాలరు. ప్రజాస్వామ్యం అనే దానికి మూలాలు, లేదా పునాదులు ఈ స్థితిలో ఉన్నాయి. గుర్తించదగినది ఏమంటే ఈ మౌలిక వాస్తవాన్ని రాజ్యాలనేలిన రాజులు క్రీస్తు పూర్వం ఆ తర్వాత కాలంలోనూ గౌరవించి అనుసరించారు. ఆయా రాజులు స్థానికులు అయినా, బయటి నుంచి వచ్చినవారైనా, యూరోపియన్ వలస పాలకులు అయినా సరే. ఈ మాటను చరిత్రలను చదివిన వారెవరైనా చెప్పగలరు. గతంలోకి వెళితే ఇందుకు తార్కాణాలు మహాభారతం వంటి కావ్యాలలోనూ కనిపిస్తాయి. మన సుదీర్ఘ చరిత్రల పొడవునా రాజులు, మహారాజుల నుంచి బ్రిటిష్ వలస పాలకుల వరకు స్థానిక పాలకులతో, తెగలతో వారి స్వయం ప్రతిపత్తిని స్థానిక సంస్కృతలను, భాషలను మన్నించి, సామరస్యతను చూపినవారే. అందుకు భిన్నంగా వాటిని నిర్లక్ష్యం చేసిన, లేదా అణచివేయ ప్రయత్నించిన కేంద్ర పాలకులు తామే బలహీనపడ్డారు, పతనమయారు. ప్రజాస్వామికత అనే దాని సూత్రాలు ఇందులోనే ఇమిడి ఉన్నాయి. భారత దేశ సుదీర్ఘ చరిత్రను, పలు విధాలైన వైవిధ్యతలను కూలంకషంగా అధ్యయనం చేసిన వారు గనుకనే భారత స్వాతంత్ర్యోద్యమ నాయకులు అందరూ అసలు మొదట ఆ ఉద్యమాన్నే సమ్మిళితమైన ప్రజాస్వామిక మార్గంలో నడిపారు. వలస సాలన వ్యతిరేకోద్యమం ఏ విధంగా మొదలైంది, మొదలుపెట్టిన వారెవరు, ఈ సువిశాల వైవిధ్య దేశంలో ఎవరెపుడు, ఏ విధంగా పాల్గొంటూ వచ్చారు. అది ఏ విధంగా విస్తరించింది, ఉద్యమ నాయకులు ఎవరిని ఏ విధంగా ఉద్యమంలోకి సమ్మిళితం చేస్తూపోయారు, అట్లా చేయవలసిన అవసరం ఏమి వచ్చింది, అందువల్ల కలిగిన సానుకూల ఫలితాలు ఏమిటి, ఈ విధమైన దార్శనికతతో కూడిన కృషివల్లనే చివరకు దేశ స్వాతంత్ర్య సాధ్యమైంది అనేవన్నీ జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన విషయాలు. విషయమేమంటే ఇదంతా చెప్తున్నది సమ్మిళిత ప్రజాస్వామ్యం ఆవశ్యకతను. సరిగా ఇదే అంతిమంగా భారత రాజ్యాంగ రచనలో ప్రతిఫలించింది. దేశ సుదీర్ఘ చరిత్రలు, మొత్తం ప్రపంచంలోనే మరెక్కడా కనిపించని వైవిధ్యతల నేపథ్యంలో, అటువంటి సమ్మిళిత ప్రజాస్వామిక రాజ్యాంగ రచనలో, ఆమోదంలో పలు భిన్నమైన ఆలోచనా ధోరణులు గల రాజ్యాంగ సభ సభ్యులు పాల్గొనటం గమనించదగ్గది. ఆ సభ్యులలో మితవాదులు, మధ్యేమార్గవాదులు, అతివాదులు అందరూ ఉన్నారు. వారు చర్చలను హోరాహోరీగా సాగించినా, అంతిమంగా సమ్మిళిత ప్రజాస్వామ్యానికి ఓటు చేసారు. రాజ్యాంగానికి ఫెడరలిస్టు లక్షణాలు, అన్ని భాషా సంస్కృతులకు జాతులకు, ప్రాంతాలకు, మతాలకు సమాన గుర్తింపులు, అభివృద్ధి అవకాశాల వంటివి అందులో భాగమయాయి.

స్వాతంత్ర్యానంతరం విధానాలు, చట్టాలు, వాటి అమలు ఇందుకు అనుగుణంగా సాగినపుడు ప్రజల నుంచి, వివిధ వైవిధ్య వర్గాల నుంచి అంత సజావుగా ఉండి, కానపుడు ఘర్షణ స్థితులు తలెత్తుతూ వస్తున్నాయి. ఈ మొత్తం కథాక్రమంలో ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, బిజెపిల దృష్టి, పాత్ర ఏమిటన్నది అంతిమంగా వేసుకోవలసిన ప్రశ్న. ఈ దేశంలోగల పలు విధాలైన వైవిధ్యతలతో, ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమ కాలంతోపాటు తదనంతర రాజ్యాంగ దశలో గల సమ్మిళితత్వంతో, ప్రజాస్వామికతతో వారికి గలది ఏకీభావమా లేక సంఘర్షణా? 1925 లో ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగినప్పటి నుంచి మొదలుకొని, ఈ 2026 వ సంవత్సరంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన సాగుతున్న తీరువరకు పరిశీలించినపుడు కలిగే అభిప్రాయం ఏమిటి? వారికి మొదటినుంచి కొన్ని ఆలోచనలు, లక్షాలు, వాటి సాధనకు అనుసరించదలచిన మార్గాలు ఉన్నాయి. అందులో ఏకశిలా సదృశమైన ఒక వ్యవస్థకు తప్ప వైవిధ్యతకు తావులేదు. ఏ విధమైన వైవిధ్యతలకు కూడా. ప్రాంతపరమైన, భాషపరమైన, మతపరమైన వైవిధ్యతలు అన్నింటిని తిరస్కరిస్తున్నట్లు వారు మొదటనే స్పష్టంగా, బాహాటంగా ప్రకటించారు. భారతదేశ చరిత్రలోని స్వభావంతో, సమాజపు వైవిధ్యతలతో, వాటిలోని అంతర్నిహితమైన సమ్మిళతత్వంతో, ప్రజాస్వామికతతో వారికి ఆ విధంగా మొదటినుంచే ఘర్షణ ఏర్పడింది. తమవైన స్వంత లక్షాలను సాధించుకోవాలంటే వారికి తప్పని ఘర్షణ అది. ఉద్దేశపూర్వకంగా సృష్టించుకున్న ఘర్షణ. అది ఆరంభం నుంచే వారి భావజాలంలో ఉన్నటువంటిది గనుకనే, సమ్మిళిత ప్రజాస్వామ్యమార్గంలో సాగుతుండిన స్వాతంత్ర్యోద్యమం వారికి సరిపడనిది అయింది. కనుకనే వారు ఆ ఉద్యమానికి దూరంగా ఉండిపోయారు. స్వాతంత్ర్యానంతరం జాతీయ పతాకను దశాబ్దాలపాటు ఎగరవేయలేదు. స్వాతంత్ర్య దినాన్ని జరుపుకోలేదు. సమ్మిళిత ప్రజాస్వామిక రాజ్యాంగం నచ్చలేదు గనుక, అందుకు విరుద్ధమైన తమ ఆలోచనలతో ప్రత్యామ్నాయ రాజ్యాంగాన్ని రచించారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు.

# భరత్ నగర్ కాలనీలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**వార్తా సంధ్య కూకట్ పల్లి:**
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... సాధారణ ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించి, భారతదేశ రెండవ ఉపరాష్ట్రపతిగా, ఆ తర్వాత రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలందించిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన జన్మదినాన్ని 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరుపుకోవడం ప్రతి ఉపాధ్యాయుడికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, బాబు, నరేష్ కుమార్, మూర్తి, సుబ్బారెడ్డి, డేవిడ్, రత్నారావు, వెంకటేష్ యాదవ్, వేణు, సంతోష్, రాజారావు, శ్రీనివాస్, చెన్నకేశవులు, సుకృతం, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, ప్రదీప్, క్రాంతి కుమార్, రాము, కవిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం అదృష్టం

-గడ్డమీది బాలరాజు



**వార్తా సంధ్యా కుకట్ పల్లి :**
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజు అందుకున్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాల్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకల చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ తనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సామాన్య ప్రజానీకం అధికంగా నివసించే ప్రాంతంలో ఓ ప్రైవేటు పాఠశాల అతి తక్కువ ఫీజులతో నెలకొల్పి విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రయివేట్ విద్య అందని ద్రాక్ష అనుకుంటున్న ఈ రోజుల్లో తాను నెలకొల్పిన పాఠశాలలో బడుగు, బలహీన ప్రజల స్తోమతకు తగిన విధంగా ఫీజులు ఉంటాయాన్నారు. విద్యా సంస్థలతోనే కాకుండా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేసేందుకు పాటుపడుతానని స్పష్టం చేశారు. తనకు జిల్లా పురస్కారం దక్కడానికి చొరవ చూపిన జిల్లా ట్రస్మా, కుత్బుల్లాపూర్ ట్రపసా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మ జన్మనిస్తే..గురువు జీవితానికి అర్థాన్ని గమ్యాన్ని ఇస్తాడు





**వార్తా సంధ్యా కుకట్ పల్లి :**
భారతదేశానికి రెండో రాష్ట్రపతి అంతకుముందు మొదటి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన మహనీయుడు డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకుంటున్న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం శుభసందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలకు డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు ముఖ్యఅతిదిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి నివాళులు అర్పించి, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమః గురువు లేనిదే విద్య లేదు..విద్య లేనిదే జ్ఞానం లేదు.. జ్ఞానం లేకపోతే ఈ లోకంలో మనుగడే ఉండదు అని అన్నారు. ఉపాధ్యాయుల కృషి త్యాగం నిస్వార్థ సేవను గుర్తించడం అనేది ఉపాధ్యాయ దినోత్సవం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఉపాధ్యాయులైన వారు పిల్లలకు జ్ఞానాన్ని అందించడమే కాక వారి జీవితాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు సేవలను కొనియాడడానికి వారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఉన్న గొప్ప రోజు ఈ టీచర్స్ డే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాథాపద్మజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, నాయకులు భాస్కర్ రెడ్డి, పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, అధ్యాపక బృందం, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో 'పవర్ పెట్రోల్' మోత!

**-నార్మల్ పెట్రోల్ లేదంటూ పవర్ పెట్రోల్ విక్రయాలు.. వాహనదారులపై అదనపు భారం?**

**-అధికారుల నిర్లక్ష్యమా.. బంక్ యాజమాన్యం ఇష్టారాజ్యమా?**



**సింగరేణి ప్రతినిధి,సెప్టెంబర్ 5,( వార్త సంధ్య ):**
సింగరేణి మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో పెట్రోల్ విక్రయాలపై వాహనదారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మండలంలోని వెంకట సాయి పెట్రోల్ బంక్‌లో నార్మల్ పెట్రోల్ అందుబాటులో లేదంటూ పవర్ పెట్రోల్‌నే విక్రయిస్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. నార్మల్ పెట్రోల్‌కు, పవర్ పెట్రోల్‌కు ధరలో సుమారు రూ.10 వరకు వ్యత్యాసం ఉంటుందని వాహనదారులు చెబుతున్నారు. నార్మల్ పెట్రోల్ కావాలని అడిగినప్పుడు అందుబాటులో లేదని చెప్పడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధర కలిగిన పవర్ పెట్రోల్ కొనుగోలు చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మేనేజర్ సమాధానంపై వినియోగదారుల అసంతృప్తి**
నార్మల్ పెట్రోల్ ఎందుకు అందుబాటులో లేదని బంక్ మేనేజర్‌ను ప్రశ్నించగా, స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా సేల్స్‌మెన్‌ను అడిగి తెలుసుకోవాలని సూచించారని వినియోగదారులు పేర్కొంటున్నారు. దీంతో నార్మల్ పెట్రోల్ సరఫరా, నిల్వలు, విక్రయాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులు స్పందించి తనిఖీలు చేపట్టాలి**
ఏజెన్సీ ప్రాంత ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వెంకట సాయి పెట్రోల్ బంక్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. నార్మల్ పెట్రోల్ ఎందుకు అందుబాటులో లేదో, పవర్ పెట్రోల్ విక్రయాలు ఏ విధంగా జరుగుతున్నాయో అధికారులు పరిశీలించి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఫిర్యాదులపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక వినియోగదారులపై అదనపు భారం కొనసాగుతుందా? అనేది వేచి చూడాల్సిందే.

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
:శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జై గణేష్ భక్తి సమితి 11సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు జై గణేష్ భక్తి సమితి పోయిన సంవత్సరం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు హైదరాబాద్ నగరంలో మట్టి వినాయకుని పెట్టండి పర్యావరణం కాపాడండి అని పిలిపించారు ఈ కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపకులు అధ్యక్షులు జైన్ కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు నల్ల సురేష్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి మట్టి వినాయకుని పెట్టండి అని వారు కోరారు.

# విద్యారంగంలో డిజిటల్ పరివర్తనకు ఐఏఈపీటీ ముందడుగు

**విద్యాసంస్థలకు అందుబాటు ధరల్లో డిజిటల్ సేవలు**







**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 20 20 లో ఎడ్యుకేషన్ సాఫ్ట్ వేర్ యాజ్ ఏ సర్వీస్ కార్యక్రమం ప్రారంభమై నశించి మైండ్ హో స్టు లెక్చరర్స్ క్లబ్బు వేదిక వరకు సాగిన అభివృద్ధి ప్రయాణాన్ని ఆమె తెలియజేశారు ప్రొఫెసర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థలకు డిజిటల్ వనరులను ఆచరణాత్మకంగా అందించాలని ప్రయత్నంగా ఈ కార్యక్రమం అని పేర్కొన్నారు విద్యార్థులు ఉన్న సంస్థలకు నెలకు ఆర్థిక సంత 7500 550 మంది పైగా విద్యార్థులకు సంస్థలకు పదివేలు ఒకసారి చెల్లించిన వారసంగా మారదని ఆయన తెలిపారు 501 నుంచి 550 మంది వరకు విద్యార్థులు ఉన్న సంస్థలు వర్తించే ద్వారా నమోదు ప్రయోజనాల గురించి ఆయన వివరించారు అదనపు సేవలు అమలు అనుభవం నమోదు మరియు సంప్రదింపు వివరాల కోసం తమ సంస్థను సంప్రదించాలని ఆయన కోరారు వివరాలకు 8142570195, 8142570199 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని కోరారు

# 22-ఏ నిషేధిత భూముల సమస్యపై బీజేపీ మహా దీక్ష

**-కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు**

**-రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్**



**వార్తా సంధ్యా కూకట్‌పల్లి**
22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతుల మరియు సామాన్యుల భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వద్దేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా తరలివెళ్లి దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మహా దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ "22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు మరియు సామాన్యుల భూములు ఉండటం వల్ల సంవత్సరాలుగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సొంత భూములపై హక్కులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను కూడ వెంటనే పరిష్కరించి రైతులకు సులభంగా భూ సంబంధిత సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపాలి తెలియజేశారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతులు మరియు సామాన్యుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల పాలిట గుదిబండగా మారిన జీవో 97ను రద్దు చేయాలి: ఎంపీ వద్దిరాజు

**-ఫీజుల బకాయిలు 13వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలి: ఎంపీ వద్దిరాజు**

**-ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయాలి: ఎంపీ వద్దిరాజు**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్.5**
విద్యార్థులు, నిరుద్యోగ యువత, గులాబీ శ్రేణులతో కలిసి కొత్తగూడెంలో పాదయాత్ర చేసిన ఎంపీ వద్దిరాజు విద్యార్థులు,యువత జీవితాలతో చెలగాటమాడిన పాలకులెవ్వరూ కూడా బతికిబట్టకట్టిన దాఖలాలు లేవని,వారి శక్తి ముందు ఎంతటి నియంత అయినా కూడా తలవంచక తప్పదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.నీట్ పేపర్ లీక్ ను నిరసిస్తూ జంతర్ మంతర్ వద్ద వేలాదిమంది విద్యార్థులు, యువత గుమిగూడడంతో ప్రధాని నరేంద్రమోడీ దిగివచ్చి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించడాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలనా వైఫల్యాలను నిలదీస్తూ ఎంపీ రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శనివారం విద్యార్థులు,నిరుద్యోగ యువతతో కలిసి పాదయాత్ర చేశారు.మండుటెండలోమార్కెట్ నుంచి సూపర్ బజార్ వరకు సాగిన ఈ ర్యాలీలో సుమారు 3వేల మంది విద్యార్థులు,యువత ప్లకార్డులు చేబూని ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎండగడుతూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన తెలంగాణ రాష్ట్ర సాధనకు జరిగిన మహోద్యమంలో విద్యార్థులు అగ్రభాగాన నిలిచారన్నారు.తమిళనాడు రాజకీయ ముఖ చిత్రాన్ని కూడా సమూలంగా మార్చివేసింది విద్యార్థి శక్తేనని ఆయన వివరించారు.రేవంత్ రెడ్డి 1000 అబద్ధాలతో అధికారంలోకి వచ్చి విద్యార్థులు,విద్యావంతులైన యువతను అరిగోస పెడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.అన్ని వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించాలనే సంకల్పంతో కేసీఆర్ 1050 గురుకులాలను గొప్పగా తీర్చిదిద్దితే.. అవగాహన లేని ఈ పాలకులు వాటిని అధ్వాన్నంగా మార్చారని మండిపడ్డారు.తమ బంగారు భవిష్యత్తు కోసం కళాశాలలో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలన వెర్రి పరిపాలన అని,100 రోజుల్లోనే అన్నింటినీ పరిష్కరిస్తానని గొప్పలు చెప్పి ఈ 33 నెలలలో ఏ ఒక్క వాగ్దానం కూడా అమలుపర్చలేదని ఆయన మండిపడ్డారు.రాష్ట్ర వార్షిక బడ్జెట్ 3లక్షల కోట్లు అని చెప్పుకునే ఈ ముఖ్యమంత్రి 13వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సరూర్ నగర్ స్టేడియంలో ఆర్భాటంగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ఒట్టిదేనని ఈ 1000 రోజుల పాలనలో తేలిపోయిందన్నారు.రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకునే తిరిగే రాహూల్ గాంధీకి అశోక్ నగర్,చిక్కడపల్లిలకు వచ్చి యువతకు ఇచ్చిన హామీలు గుర్తుకు రావడం లేదా అని ఎంపీ వద్దిరాజు నిలదీశారు.తమ బతుకులను రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కార్ పట్ల మండిపడుతున్న విద్యార్థులు,యువత చేతుల్లో పాలకులకు ఘోర పరాభవం తప్పదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు గుదిబండగా మారిన జీవో 97ను రద్దు చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 13వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్లకార్డులు చేబూని నిరసన ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు,యువత,గులాబీ కండువాలు ధరించి, జెండాలు,బ్యానర్లతో బీఆర్ఎస్ శ్రేణులు"వద్దురా నాయన కాంగ్రెస్ పాలన","ఇదేమీ రాజ్యం ఇదేమీ రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం","డౌన్ డౌన్ సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్"అంటూ గొంతెత్తి నినదించారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అకుల రాధిక ఎంపిక



**,మేడిపల్లి,సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2026 కు మేడిపల్లి మండలంలోని శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అకుల రాధిక ఎంపికయ్యారు. విద్యా రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలు, విద్యార్థులను తీర్చిదిద్దడంలో చూపుతున్న ప్రతిభకు గుర్తింపుగా జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అవార్డును ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అకుల రాధిక మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన జిల్లా అధికారులకు, సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధిక జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మేడిపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా 'మంజీరనాదం' కళా ప్రదర్శనలు

**-చిన్నారులను భినందదించిన లయన్ కె.వి.రమణారావు**






**హైదరాబాద్, సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
'మంజీర నాదం' సాంస్కృతిక కార్యక్రమం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శివపార్వతి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో నవర సభరితంగా జరిగింది. అకాడమీ వ్యవస్థాపక సంచాలకుడు చెట్టి నాగశేఖర్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య, సంగీత కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు మాట్లాడుతూ చిన్నారులు తమ కళాప్రదర్శనలతో ముక్కోటి దేవతలను సాక్షాత్కరించిన అనుభూతిని కలిగించారని ప్రశంసించారు. భారతీయ వారసత్వ కళలను భావితరాలకు అందిస్తున్న గురువులు దైవస్వరూపులని పేర్కొన్నారు. డా.పి.ప్రసన్నరాణి మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో గురువులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, కృషి, సహకారం కీలకమన్నారు. దైవజ్ఞశర్మ మాట్లాడుతూ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణుడిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. సంగీత, నృత్యాల ద్వారా మనస్సు వికసించి ఆధ్యాత్మిక, జాతీయ భావాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరినాథరెడ్డి, సత్యమాస్టర్, డా.శ్రీకాంత్ గౌడ్, శీలారమణి, పానుగంటి వెంకటేష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంజీరనాదంలో ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులు, వారి గురువులను ఘనంగా సత్కరించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మాజీ మేయర్ అజయ్ యాదవ్

**-చెంగిచెర్ల శ్రీ మురళీకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుక**



**మేడిపల్లి,సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్, చెంగిచెర్ల డివిజన్‌లలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, బింగి జంగయ్య యాదవ్, రాసాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్, శ్రీ మురళీకృష్ణ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

**నారాయణఖేడ్,సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
మనూర్ మండలం దూద్ గొండ గ్రామానికి చెందిన జగన్నాథ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల ఎల్ఓసిని శనివారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఆయన స్వగృహంలో లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్,అదేవిధంగా గౌలి సాయి చరణ్ కు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

**-ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి**

**-సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**

**-ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**




**హనుమకొండ/పెగడపల్లి డబ్బాలు జంక్షన్: వార్తా సంధ్యా**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని, సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు కరీంనగర్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ పెగడపల్లి డబ్బాలు జంక్షన్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నదన్నారు. 8 గంటల పని విధానాన్ని కాకుండా చూడడం, యజమాన్యం తమకి ఇష్టం వచ్చిన రీతిలో పని గంటల విధానాన్ని తీసుకువచ్చే విధంగా చూడడం లాంటి కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండగట్టాలని, కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడానికి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంలో భాగమేనని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు కరీంనగర్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు, ఈ రాష్ట్ర మహాసభలను కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహయ కార్యదర్శి గుంటీ రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, తోట రామారావు, రాజయ్య, మల్లయ్య, శంకర్, రాంజీ, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ఘనంగా గురుపూజోత్సవ సంబరాలు







**-ఉపాధ్యాయుల వేషధారణల్లో ఆడిపాడిన విద్యార్థులు**

**-భావితరాలను తీర్చిదిద్దే గురువు దైవంతో సమానం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
: గురువు పట్ల శిష్యులు ఏకలవ్య భక్తిభావాలను కలిగిఉన్నప్పుడే ఆ బంధానికి విశిష్టత, గౌరవాలు చేకూరుతాయని ప్రముఖ విద్యావేత్త, జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్ ఛైర్మన్ డాక్టర్ శ్యామ్వరా అభివర్ణించారు. శనివారం జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఛైర్మన్ శ్యామ్ వేరా, డైరెక్టర్ సునీతాశ్యామ్ లతో పాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

**-గురువులకు స్వేచ్ఛ, గౌరవాలెక్కడ?**
సమాజంలో భావితరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువు దైవంతో సమానమని శ్లోక స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వర్ పేర్కొన్నారు. కానీ నేడు గురువుకు స్వేచ్ఛ, గౌరవాలు కొరవడుతున్న పరిస్థితులు నెలకొంటుండటం బాధాకరమన్నారు. గురు పూజోత్సవ వేడుకలను జియాగూడలోని శ్లోక స్కూల్లో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణల్లో తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి గురువుల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వర్ తోపాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అదరహో అనిపించాయి.

**-సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఘన నివాళి**
డోర్ బస్తీలోని ఇంద్రాణి మహా విద్యాలయ హైస్కూల్లో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని స్కూల్ కరస్పాండెంట్ ఎమ్.మిథిలేష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి దివంగత మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి మిథిలేష్ కుమార్ తోపాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆట పాటలతో విద్యార్థులు సందడి చేశారు.

# కోటగిరిలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం

**-ఉద్యమాలకైనా సిద్ధమే**



**కోటగిరి / పోతంగల్ సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొచ్చిరాం మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన నిర్మత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుపడాలని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని తయారుచేసి దేశానికి దిశా నిర్దేశం చూపిన మహానుభావుడని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో ఆయన్ని దేవునిగా భావిస్తారని గుర్తు చేశారు. ఆయనపై దుష్ప్రచారం చేస్తూ పుస్తకాన్ని రాయడం సిగ్గుచేటు పేర్కొన్నారు. అంబేద్కర్ పై మాట్లాడిన అనుచిత వాక్యాలను వెనకకు తీసుకొని ఎడల విడతల వారిగా ఉద్యమాలకైన సిద్ధమే అని హెచ్చరించారు. ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోశెట్టి వార్డు మెంబర్ కన్నం శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు సోనాలి లాలయ్య యూత్ అధ్యక్షులు దినేష్ పేగులాలయ్య సాయిలు పోశెట్టి అబ్బయ్య ఎడ్ల సాయిలు ఎడ్ల పోశెట్టి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిబాబుతో మంథని పాత్రికేయుల ఆత్మీయ భేటీ



**మంథని, సెప్టెంబర్ 05 వార్తా సంధ్యా**
తెలుగు సినిమా రంగంలో కమెడియన్‌గా విశేష గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు రాజబాబు సోదరుడు చిట్టిబాబును మంథని సీనియర్ పాత్రికేయులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిట్టిబాబుతో పాత్రికేయులు ఆత్మీయంగా ముచ్చటించి, సినీ రంగానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను చర్చించుకున్నారు. అనంతరం ఆయన ఆహ్వానం మేరకు తేనేటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు పాత్రికేయులకు తిరుమల తిరుపతి దేవస్థానం జ్ఞాపికలను అందజేశారు. మంథని ప్రాంతానికి చెందిన పాత్రికేయులు తనను కలవడం పట్ల చిట్టిబాబు సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిట్టిబాబుతో ఫోన్‌లో ఆత్మీయంగా సంభాషించారు. మంథనిలో మహావాది సోదరులతో అద్భుతమైన గాన కచేరీని ఏర్పాటు చేసి, ఆ కార్యక్రమానికి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరినట్లు తెలిపారు.
మంథని ప్రాంతంలో సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక గాన కచేరీని నిర్వహించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నట్లు సమాచారం. చిట్టిబాబు వంటి సినీ రంగ ప్రముఖులు మంథనికి వచ్చి స్థానిక కళాకారులను ప్రోత్సహించడం ద్వారా ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందని పాత్రికేయులు అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ భేటీ సినీ, పాత్రికేయ, సాంస్కృతిక రంగాల మధ్య స్నేహపూర్వక అనుబంధానికి వేదికగా నిలిచిందని పాత్రికేయులు పేర్కొన్నారు..

vaartha sandhya వార్త సంధ్య తెలుగు దిన పత్రిక నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

# ప్రపంచ పటాన్ని మార్చిన ఐక్యరాజ్యసమితి



**న్యూఢిలీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
ప్రపంచ పటంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెం బ్లీ శుక్రవారం ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదించింది. దీనికి భారత్ అనుకూలంగా ఓటు వేసింది. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసిన ఏకైక దేశం అమెరికా. ఈ నిర్ణయం దేశాలు లేదా ఖం డాల వాస్తవ వైశాల్యాన్ని ప్రభావితం చేయదు. ఇది కేవలం పటంలో అవి ఎంత పెద్దవిగా లేదా చిన్నవిగా కనిపిస్తాయనే అంశాన్ని మాత్రమే మారుస్తుంది. ఈ కొత్త మ్యాప్‌ను ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్ అని పిలుస్తారు. ఈ విధానంలో ఆఫ్రికా గణనీయంగా పెద్దదిగా కనిపిస్తుంది. అదే సమయంలో ఐరోపా, ఉత్తర అమెరికా చిన్నవిగా కనిపిస్తాయి.

# ప్రపంచ సుందరిగా జోహీర్రీ మోలా..

**- డొమెనిక్ రిపబ్లిక్ భామను వరించిన కిరీటం**




**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
డొమెనికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహీర్రీ మోలా ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు. వియత్నాంలోని న్హా ట్రాంగ్‌లో శనివారం జరిగిన 73వ ఎడిషన్ మిస్ వరల్డ్ 2026 గ్రాండ్ ఫినాలేలో జొహీర్రీ ప్రథమ స్థానంలో నిలిచి కిరీటాన్ని ఎగరేసుకుపోయారు. 110 దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొన్న ఈ పోటీలో స్పెయిన్ భామ ఎలిజబెత్ రెయిన్స్ మొదటి రన్నరప్‌గా, మలేషియాకు చెందిన తనుసియా శెట్టి రెండో రన్నరప్‌గా నిలిచారు. 2025లో మిస్‌వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్న థాయ్‌లాండ్‌కు చెందిన ఒపల్ సుచతా చువాంగ్ స్రీ.. జొహీర్రీకి మిస్‌వరల్డ్ కిరీటం తొడిగారు. కాగా, ఈ పోటీల్లో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన మధ్యప్రదేశ్ ఉజ్జయినీకి చెందిన నటి, మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వల్ టాప్-40 ఫైనలిస్ట్‌లలో ఒకరిగా నిలిచారు.

# నేపాల్‌లో విరిగిపడ్డ కొండచరియలు..


**- మళ్లీ వరదలు ముంచెత్తే ప్రమాదం..!**



**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
హిమానీనదం విరిగిపడి భారీ వరదల తో అతలాకుతలమైన నేపాల్ ను మరో ముప్పు వెంటాడుతోంది. తాజాగా జారీచేసిన వరద ప్రమాద హెచ్చరికలు ఆ దేశాన్ని తీవ్రంగా భయపెడుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో దార్చులా జిల్లాలోని భట్టార్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి చౌలానీ నది ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. కొండలపై నుంచి జారిపడిన రాళ్లు, మట్టితో నదీ ప్రవాహం పాక్షికంగా నిలిచిపోయింది. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాళ్లు తొలగిపోతే ఒక్కసారిగా దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ క్రమంలోనే నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచించింది. పరిస్థితిని పర్యవేక్షించేందుకు పోలీసులను రంగంలోకి దించింది. సహాయక చర్యల కోసం అత్యవసర ఫోన్ నంబర్లనూ విడుదల చేసింది. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలు ఇంకా కోలుకోకముందే ఈ కొత్త ముప్పు పొంచి ఉండటం ఆందోళనకరంగా మారింది.

# విద్యార్థి నిరసనకారులపై పోలీసుల దాడి ఆందోళనకరం

**పోలీసుల వైఖరి మారాలి: జస్టిస్ భుయాన్**



**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో నిరసనకారులపై పోలీసు సిబ్బంది దాడి చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఎస్ అధికారులే స్వయంగా నిరసనకారులపై దాడులు చేస్తున్నట్టు కనిపించడం బాధాకరమని ఆయన అన్నారు. పోలీసుల నుంచి ఆశించే నిష్పాక్షికత మాయమవుతున్నట్టు కనపడుతున్నదని అభిప్రాయపడ్డారు. పోలీసులు తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. కస్టోడియల్ మరణాలు, బూటకపు ఎన్‌కౌంటర్లు తీవ్రమైన నేరాలని కూడా ఆయన వ్యాఖ్యానించారు. వీధిలో విధుల్లో ఉన్న పోలీసు అధికారి సామాన్య ప్రజలకు ప్రభుత్వ అధికారానికి ప్రతీక అని చెప్పారు. ఏదైనా సమస్య ఎదురైనపుడు పౌరులు సహాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తారని, కాబట్టి పోలీసులపై నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యవసరమని జస్టిస్ భుయాన్ అన్నారు.

# విదేశీ మహిళతో నగ్నపూజలు..

**న్యూఢిల్లీ (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
వీడియో కాల్ లో ఓ విదేశీ మహిళ తో నగ్నంగా పూజలు చేయించి, ఆ దృశ్యాలను రికార్డు చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన ఘటన తమిళనాడు రాజధాని చెన్నై లో వెలుగుచూసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కెనడా కు చెందిన 37 ఏళ్ల మహిళ ఇటీవల తమిళనాడు పర్యటనకు వచ్చారు. ఈ క్రమంలో చెన్నైలోని బెసెంట్ నగర్ బీచ్‌లో ఆమెకు చిలుక జోస్యం చెప్పే ఇసక్కిముత్తు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఆమె జాతకం చూస్తూనే నిందితుడు.. “మిమ్మల్ని గతంలో టీవీలో చూశాను. నేను చెప్పినట్లు చేస్తే మీరు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారు” అని నమ్మబలికాడు. అనుకున్నది సాధించాలంటే నగ్నంగా ఒక ప్రత్యేక పూజ నిర్వహించాలని చెప్పాడు. వీడియో కాల్ ద్వారా కూడా ఈ పూజ చేయవచ్చని ఆమెకు



ఆప్షన్ ఇచ్చాడు. అతని మాటలను నమ్మిన బాధితురాలు వీడియో కాల్‌లో నగ్నంగా పూజలో పాల్గొన్నారు. ఈ పూజ నిర్వహించినందుకు ఇసక్కిముత్తు సదరు మహిళ నుంచి రూ. 20,000 వసూలు చేశాడు. మరోవైపు ఈ నగ్న పూజ కార్యక్రమాన్ని అంతా తన మొబైల్‌లో రికార్డు చేశాడు. కొద్ది రోజుల తర్వాత ఇసక్కిముత్తు సదరు మహిళకు ఫోన్ చేశాడు. తన వద్ద ఉన్న నగ్న వీడియోను ఆమెకు చూపించాడు. తనకు ఇంకా డబ్బులు కావాలని, ఇవ్వకపోతే నగ్న వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేస్తానని బెదిరించాడు. దాంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు బుధవారం మాంబలం పోలీసులకు ఫిర్యాదు చేశారు.
బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడు ఇసక్కిముత్తును అరెస్ట్ చేశారు.

# ఇస్రోను ప్రైవేట్‌పరం చేస్తారా?

**-రాతపూర్వక స్పష్టత ఇవ్వాలి**
**-స్పేస్ కమిషన్ చైర్మన్‌కు 9 ఇస్రో ఉద్యోగ సంఘాల లేఖ**




**బెంగళూరు, (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
బంగారు బాతుల్లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్రంలోని మోదీ సర్కార్.. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కార్యకలాపాలను ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నది. దీనిపై ఇస్రో ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆరేండ్ల క్రితం ప్రభుత్వం భారత అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ పరిశ్రమలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రారంభించినప్పటి నుంచి మొదటిసారిగా అంతరిక్ష శాఖ(డీఓఎస్) పరిధిలోని ఇస్రో కేంద్రాలకు చెందిన వేలాదిమంది సిబ్బందికి ప్రాతినిధ్యం వహిస్తున్న 9 ఉద్యోగ సంఘాలు ఈ మార్పు దిశ, ప్రాతిపదికపై అధికారికంగా తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. డీవోఎస్ కార్యదర్శిగా, ఇస్రో చైర్మన్‌గా వ్యవహరిస్తున్న స్పేస్ కమిషన్ చైర్మన్ నుంచి ఈ సంఘాలు లిఖితపూర్వక వివరణ కోరాయి. పటిష్టమైన ప్రభుత్వ యాజమాన్యంలోని ఇస్రోతోపాటుగా నిర్దిష్ట వాణిజ్య కార్యకలాపాలలో ప్రైవేట్ భాగస్వామ్యం కొనసాగగలదు. దేశ ప్రయోగ వాహక నౌకల రూపకల్పన, దాని ప్రయోగ మౌలిక సదుపాయాల నిర్వహణ ప్రభుత్వ చేతుల నుంచి జారిపోతుండగా ఇస్రోను కేవలం నామమాత్రపు ఆర్అండ్‌డీ విభాగానికి పరిమితం చేసే విధానాన్ని చర్చ లేకుండా అంగీకరించలేము అని సెప్టెంబర్ 4న రాసిన వినతిపత్రంలో సంఘాలు పేర్కొన్నాయి. ఇస్రో అభివృద్ధి చేసిన సాంకేతికతను జాతీయ ఆస్తిగా అభివర్ణిస్తూ దాని బదిలీ పారదర్శకంగా, జవాబుదారీగా ఉండాలని, అలాగే వ్యూహాత్మక, భద్రత, ఉపాధిపరమైన అంశాలకు అనుగుణంగా ఉండాలని ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి. ఉద్యోగులకు సమాచారం తెలుసుకునే, సంప్రదించే , రక్షణ పొందే అర్హత ఉందని, సహజ న్యాయం, సుపరిపాలన ప్రకారం ఇంతటి ప్రాముఖ్యత గల విధానాన్ని సంబంధిత శాఖే స్వయంగా ఉద్యోగులకు వివరించాలని వినతిపత్రం పేర్కొంది.

**తీర్మానం ఉంటే బయటపెట్టాలి**
ఇస్రో భవిష్యత్తులో ఎటువంటి ప్రయోగ వాహనాలను తయారు చేయదని ఇన్-స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా ఇటీవల చేసినట్టుగా చెబుతున్న బహిరంగ ప్రకటనను ప్రస్తావిస్తూ ఆ ప్రకటన భారత ప్రభుత్వం, అంతరిక్ష కమిషన్ లేదా డీవోఎస్ ఆమోదించిన నిర్ణయానికి ప్రతిరూపమా? ఒకవేళ ఆమోదించి ఉంటే ఆ విధానపరమైన నిర్ణయానికి సంబంధించిన తేదీ, అధికారం, పాఠ్యాన్ని దయచేసి తెలియచేయగలరు అని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. పన్ను చెల్లింపుదారుల నిధులు, తరతరాలుగా ఇస్రో ఉద్యోగుల శ్రమతో రూపొందించిన సాంకేతికత, పరీక్షా కేంద్రాలు, ప్రయోగ కేంద్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి వాటిని ప్రైవేట్ నిర్వహణకు బదిలీ చేయడం లేదా అందుబాటులో ఉంచడం ఏ సంస్థాగత ఏర్పాట్ల కింద జరుగుతున్నదో, అలాగే అటువంటి బదిలీల్లో ఎన్-స్పేస్‌తో పోలిస్తే ఎన్ఎస్ఐఎల్ పాత్ర ఏమిటో కూడా లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు కోరాయి. ప్రయోగ వాహనాలు, ఉపగ్రహాల రూపకల్పన నుంచి ఇస్రో క్రమంగా వైదొలగడం వల్ల పరిశోధన అనంతర ప్రయోగాలు దెబ్బతింటాయని, అంతర్గత పనులు తగ్గిపోయి మంజూరైన సిబ్బంది సంఖ్యను స్తంభింపచేయడం లేదా తగ్గించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే సాంకేతిక, శాస్త్రీయ, పరిపాలన, స్టోర్స్, కొనుగోలు, నాణ్యత, భద్రత, పదోన్నతులు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు మూసుకుపోతాయని ఆందోళన చెందుతున్నట్టు ఉద్యోగ సంఘాలు తమ వినతిపత్రంలో పేర్కొన్నాయి

# నది శుభ్రం.. తెచ్చింది ఉద్యోగం..


**-టన్నుల కొద్దీ చెత్తను తీసేసిన బిట్టు తబాహి**
**-నెదర్లాండ్ నుంచి ఉద్యోగ ఆహ్వానం**



**భోపాల్ (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
ప్రభుత్వాలు చేయలేనిది ఒక కుర్రాడు చేసి చూపించాడు. జనాలు వేస్తున్న చెత్తతో డంపింగ్ యార్డులా మారిపోయిన నదిని ఒక్కడే శుభ్రం చేసి శభాష్ అనిపించాడు. అతనే సురేంద్ర సింగ్ చౌదరి. సోషల్ మీడియాలో బిట్టు తబాహిగా ఫేమస్ అయ్యాడు. తాజాగా అతనికి నెదర్లాండ్స్‌కు చెందిన ఓ పర్యావరణ సంస్థ తమతో కలిసి పనిచేయాలంటూ ఉద్యోగ ఆహ్వానాన్ని పంపిస్తూ పోస్టు చేసింది. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్ జిల్లా బయారా గ్రామానికి చెందిన సురేంద్ర స్థానిక గుడికి దగ్గరగా వెళ్లే అజ్నర్ నదిని ప్రజలు చెత్త వేసి డంపింగ్ యార్డులా మార్చేయడాన్ని తట్టుకోలేకపోయాడు. జనవరి 26న నదిని శుభ్రం చేసే పనిని మొదలు పెట్టాడు. ఒక్కడే ప్రతి రోజూ మూడు గంటల పాటు చెత్తను చేతులతోనే ఏరివేయసాగాడు. మధ్యలో కాళ్లు, చేతులకు చర్మ వ్యాధులు వచ్చాయి. చివరికి రూ. 30 వేల దాకా ఖర్చు చేసి యంత్రాలతో చెత్తంతా తీసేయించి దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందాడు.

# మృత్యుంజయులు!

**నేపాల్‌లో 11 రోజులు శిథిలాల కింద ఇద్దరు**



**కాఠ్మాండూ: (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
నేపాల్ వరదల తర్వాత యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న సహాయక చర్యలు ఇంకా సజీవంగా ఉన్నవారిని రక్షిస్తున్నాయి. శనివారం నువాకోట్ జిల్లాలోని ఓ జల విద్యుత్తు సొరంగంలో లుహైతాయో అనే చైనా కార్మికుడిని, శిథిలమైన ఇంటి నుంచి చంద్రిక శ్రేష(?ట60) అనే మహిళను రెస్క్యూ సిబ్బంది రక్షించారు. మెరుగైన వైద్యం కోసం వారిద్దరిని కాఠ్మాండూకు తరలించారు. చైనా కార్మికుడిని సొరంగంలో 225 మీటర్ల లోపల గుర్తించారు. నాలుగు అంతస్తుల తన ఇంట్లో పై అంతస్తులో చంద్రిక అచేతనంగా పడి ఉండటాన్ని గమనించి ఆమెను కాపాడారు. మరోవైపు ఇప్పటికీ 5300 మంది వరదల్లో గల్లంతైనట్టు అధికారులు ప్రకటించారు. వీరిలో 275 మంది భారతీయలు ఉన్నారు. వరదల వల్ల 32 వేల మందికి పైగా ప్రభావితులయ్యారు.

# పాకిస్తాన్‌కు గూఢచర్యం.. 15 మందిపై ఎన్ఐఏ చార్జిషీట్

**లక్నో: (వార్త సంధ్య) సెప్టెంబర్ 5.**
పాకిస్తాన్‌కు గూఢచర్యం చేసిన కేసులో 15 మంది నిందితులపై ఎన్ఐఏ శనివారం చార్జిషీట్ దాఖలు చేసింది. లక్నోలోని ప్రత్యేక కోర్టులో ఈ చార్జిషీట్‌ను సమర్పించింది. నిందితులు దేశానికి సంబంధించిన కీలక, సున్నితమైన సమాచారంతో పాటు నిషేధిత ప్రాంతాల జీపీఎస్ లొకేషన్లను పాకిస్తాన్‌కు




చేరవేశారని ఎన్ఐఏ ఆరోపించింది. ఇందుకోసం భారతీయ సిమ్ కార్డులను ఉపయోగించినట్లు తెలిపింది. ఈ కేసులో మొత్తం 21 మందిని అరెస్టు చేయగా.. ఐదుగురు మైనర్లకు సంబంధించిన నివేదికను ఇప్పటికే జువైనల్ జస్టిస్ బోర్డుకు సమర్పించారు. మిగతా నిందితులపై దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ వెల్లడించింది.

వార్త సంధ్య

# సరికొత్త కాన్సెప్ట్‌తో లీసా



అనన్య నాగళ్ల ప్రధాన పాత్ర పోషిస్తున్న చిత్రం 'లీసా'. జవహర్ పవార్ దర్శకుడు. వెంకట్ దుగ్గిరెడ్డి, ఐల రామకృష్ణ నిర్మాతలు. ఈ సినిమా షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. నిర్మాణానంతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి నవంబర్‌లో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శక,నిర్మాతలు మాట్లాడుతూ 'సినిమా చాలా బాగా వచ్చింది. భారతీయ తెరపై ఇప్పటివరకూ రాని కొత్త కాన్సెప్ట్‌తో 'లీసా' తెరకెక్కుతున్నది.రెండు భిన్నమైన జోనర్లను మేళవించి, సరికొత్త పద్ధతిలో ఈ సినిమా రూపొందించాం. ఈ కథ నచ్చి అగ్ర సంగీత దర్శకుడు మణిశర్మ సంగీతం అందించేందుకు సిద్ధమయ్యారు. సినిమా మేకింగ్, అనన్య నాగళ్ల నటన ఈ సినిమా ప్రధాన బలాలు' అని తెలిపారు. అల్లాల రవిరెడ్డి, సుమన్, ముసా అలీ ఖాన్, రత్నాకర్‌రెడ్డి, జబర్దస్త్ సత్యశ్రీ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాత, కథనం, ఛాయాగ్రహణం: సతీష్‌రెడ్డి మాసం, సమర్పణ: అయాన్ష్‌రెడ్డి మాసం, నిర్మాణం: ఓంసాయిరామ్ ఆర్ట్స్, ఐరాస్ ఎంటర్‌టైన్మెంట్స్.

# బాక్సాఫీస్ వద్ద 'మీర్జాపూర్' సంచలనం..

## తొలి రోజే రూ.24 కోట్లు!




వెబ్ సిరీస్‌గా ప్రపంచవ్యాప్తంగా అపారమైన క్రేజ్ సంపాదించుకున్న 'మీర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై కూడా అదే జోరును ప్రదర్శిస్తోంది. పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, రవి కిషన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మీర్జాపూర్: ది మూవి' సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘనమైన ఓపెనింగ్స్ రాబట్టింది.ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం.. ఈ చిత్రం తొలి రోజు భారతదేశంలో సుమారు రూ. 24.75 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. ఇందులో హిందీ వెర్షన్ ద్వారా రూ. 24.60 కోట్లు రాగా, తెలుగు వెర్షన్ ద్వారా దాదాపు రూ. 15 లక్షలు వచ్చాయి. ఇక ఈ సినిమా తొలి రోజు గ్రాస్ వసూళ్లు రూ. 29.70 కోట్లను దాటాయి. ఈ బలమైన ఓపెనింగ్‌తో 'మీర్జాపూర్: ది మూవి' 2026 సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రాల జాబితాలో నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. గత నెలలో వచ్చిన ఇమ్రాన్ హష్మీ 'ఆవారాపన్ 2' సినిమా తొలి రోజు రూ. 22 కోట్ల నెట్ వసూళ్లను సాధించగా, మీర్జాపూర్ ఆ రికార్డును వెనక్కి నెట్టింది. అయితే, రూ. 30 కోట్ల ఓపెనింగ్‌తో మూడో స్థానంలో ఉన్న 'బోర్డర్ 2' చిత్రానికి ఇది స్వల్ప దూరంలో నిలిచింది. ఇక 'టాక్సిక్', 'ధురంధర్ ది రివెంజ్' సినిమాలు వరుసగా రూ. 55 కోట్లు, రూ. 99 కోట్ల తొలి రోజు వసూళ్లతో మొదటి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# మోహన్‌లాల్ కొత్త సినిమా 'ఆపరేషన్ గంగా'..

## - వార్ బ్యాక్‌డ్రాప్‌లో అదిరిపోయే ఫస్ట్ లుక్!




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. 'ఎ367' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'ఆపరేషన్ గంగా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ మేరకు చిత్ర యూనిట్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బట్టి ఈ సినిమా పూర్తిగా వార్ (యుద్ధం) బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను యువ దర్శకుడు విష్ణు మోహన్ తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ శ్రీ గోకులం మూవీస్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ లాల్‌తో పాటు అర్జున్ రాంపాల్, పార్తిబన్, ఆదిల్ హుస్సేన్, భాగ్యశ్రీ బోస్ వంటి భారీ తారగణం నటించబోతుంది.కాగా.. ఈ చిత్రానికి టెక్నికల్ నిపుణులుగా గ్లోబల్ లెవెల్ టెక్నీషియన్స్ పనిచేస్తుండటం విశేషం. ప్రపంచస్థాయి యాక్షన్ మరియు విజువల్స్ అందించేందుకు మేకర్స్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'పుష్ప' చిత్రానికి పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మిరోస్లావ్ కుబా బ్రోజెక్ ఈ సినిమాకు కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. శాశ్వత్ సచ్‌దేవ్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు. 'కిల్', 'వార్' వంటి బాలీవుడ్, గ్లోబల్ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన ప్రముఖ స్టంట్ డైరెక్టర్ ఓ సే-యెంగ్ ఈ సినిమాలోని భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను డిజైన్ చేయబోతున్నాడు.

# ఎల్లమ్మలో కథానాయికగా?

బలగం' దర్శకుడు వేణు యెల్దండి తన ద్వితీయ ప్రయత్నంగా చేస్తున్న సినిమా 'ఎల్లమ్మ'. దిల్‌రాజు నిర్మిస్తున్న ఈచిత్రం ద్వారా సంగీత సంచలనం దేవిశ్రీప్రసాద్ కథానాయకుడిగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. మరి 'ఎల్లమ్మ'లో కథానాయిక ఎవరు? ఈ ప్రశ్న గత కొంతకాలంగా ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తూనే ఉన్నది. ఈ క్రమంలో చాలామంది కథానాయికల పేర్లు కూడా వినిపించాయి. సాయిపల్లవి నుంచి మొదలై కీర్తిసురేశ్, రష్మిక మందన్నా, కృతి శెట్టి.. ఇలా చెప్పుకుంటూపోతే పెద్ద లిస్టే ఉన్నది. ఇప్పుడు తాజాగా 'రోమాంచకం' బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్ పేరు వినిపిస్తున్నది. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం అనంతిక ఈ సినిమాకు కథానాయికగా దాదాపుగా ఖరారైనట్టు వినికిడి.ఇటీవలే దేవిశ్రీప్రసాద్, అనంతికలపై మేకర్స్ ఓ ఫొటోషూట్‌ని కూడా నిర్వహించినట్టు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది. ఇక 'ఎల్లమ్మ' కథ విషయానికొస్తే.. ఇది ఓ గ్రామదేవత నేపథ్యంలో సాగే కథ. రంగస్థల కళాకారుడైన 'పర్షి'కి ఎల్లమ్మగా మారాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అసలు ఈ ఎల్లమ్మ ఎవరు? ఎల్లమ్మతల్లికి పర్షి కుటుంబానికీ ఉన్న సంబంధం ఏంటి? అనే ఆసక్తికరమైన ప్రశ్నల నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. 'బలగం' మాదిరిగానే తెలంగాణ నేపథ్య కథాంశంతో ఈ సినిమా సాగుతుంది.



# ఇండస్ట్రీ మారాలంటే ప్రేక్షకులు మారాలి..

## -'పెద్ది' వివాదంపై తాప్సీ కామెంట్స్!



భారతీయ సినిమాలలో మహిళలను వస్తువులుగా చూపించడంపై నటి తాప్సీ పన్ను కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం దర్శక-నిర్మాతలు మాత్రమే కాకుండా, ప్రేక్షకులు కూడా ఈ ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. 'పెద్ది', 'టాక్సిక్' వంటి చిత్రాలపై వస్తున్న విమర్శల నేపథ్యంలో తాప్సీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఒక ఇంటర్వ్యూలో తాప్సీ మాట్లాడుతూ.. ప్రేక్షకులు కోరుకుంటున్నదే మేము ఇస్తున్నాము అనే వాదనను చిత్ర పరిశ్రమ తరచుగా తెరపైకి తెస్తుందని చెప్పారు. జనాలు ఏది కోరుకుంటే అది ఇవ్వకపోతే డబ్బులు ఎలా వస్తాయని మేకర్స్ భావిస్తారని, ఈ ఆలోచనా విధానం వల్ల అసలు కళ, నైపుణ్యం వెనుకబడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నటులు, దర్శకులు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేరని, సోషల్ మీడియాలో ప్రేక్షకులు వ్యవహరించే తీరు ఈ సంస్కృతి కొనసాగడానికి కారణమవుతోందని ఆమె విమర్శించారు. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, కొందరు మాత్రం ఆ చిత్రాలలోని ఫోటోలను జూమ్ చేయడం, వీడియోలలో విచిత్రమైన కోణాలను ఉపయోగించి వైరల్ చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారని తాప్సీ గుర్తుచేశారు. దీనివల్ల సోషల్ మీడియాలో అలాంటి కంటెంట్‌కు ఆదరణ ఉందని మేకర్స్‌కు సంకేతాలు వెళ్తున్నాయని చెప్పారు. కోవిడ్ మహమ్మారికి ముందు భారతీయ సినిమా మంచి పురోగతిని సాధించి ప్రపంచ స్థాయి చిత్రాలతో పోటీ పడిందని, అయితే ఇప్పుడు మళ్లీ పరిశ్రమ వెనకడుగు వేస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై చిత్రనిర్మాతలు చివరికి బాధ్యతంతా ప్రేక్షకులపైనే నెట్టేస్తారని, ఆ సమయంలో నటుల దగ్గర ఎలాంటి సమాధానం ఉండదని తాప్సీ వాపోయారు. ఈ పోరాటంలో నటులు ఒంటరివారైపోతారని, కేవలం ప్రేక్షకులు మాత్రమే తమకు సహాయం చేసి ఈ యుద్ధంలో గెలిపించగలరని ఆమె పేర్కొన్నారు. కాగా, రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రపై వచ్చిన విమర్శలు, యష్ చిత్రం 'టాక్సిక్' లో మహిళల చిత్రీకరణపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిన తరుణంలో తాప్సీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పెద్ది చిత్రంలో జాన్వీని చూపించిన విధానంపై విమర్శలు రావడంతో ఆ సన్నివేశాలను తొలగించి దర్శకుడు బుచ్చి బాబు క్షమాపణలు కోరిన విషయం తెలిసిందే.

# డ్రాగన్ డేట్ మారదు



'డ్రాగన్' షూటింగ్‌లో ఎన్టీఆర్ భుజానికి గాయమైన విషయం తెలిసిందే. ఆగస్ట్‌లో ఆయనకు సర్జరీ కూడా జరిగింది. ప్రస్తుతం తారక్ రెస్ట్ మోడ్‌లో ఉన్నారు. దాంతో 'డ్రాగన్' సినిమా అనుకున్న డేట్‌కి విడుదల కావడం కష్టమే అంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వస్తున్న విమర్శలపై నిర్మాతల్లో ఒకరైస్పందించారు. 'డ్రాగన్'ని అనుకున్న డేట్‌లోనే కచ్చితంగా విడుదల చేస్తామని, మరో రెండు వారాల్లో షూటింగ్ మొదలవుతుందని, ఫిబ్రవరి కల్లా షూటింగ్ మొత్తం పూర్తిచేస్తామని రవిశంకర్ తెలిపారు. ఇందులో ఎన్టీఆర్ 'లూగర్' అనే ఉద్వేగపూరితమైన పాత్రలో కనిపించనున్నారు. ప్రశాంత్ నీల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో రుక్మిణీ వసంత్, అనిల్‌కపూర్, బిజు మీనన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.